17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
గురువారం | 25 ఏప్రిల్ 2024 | పేజీలు 14



## ఎమ్మెల్యే దుద్దుకుంట నామినేషన్‌కు వేలాదిగా తరలిన వైసీపీ శ్రేణులు

**అమడగూరు మండలం నుంచి పది వేల మంది హాజరు**

**అమడగూరు, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా సాధకుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పుట్టపర్తి శాసనసభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ఆమడగూరు మండలం నుంచి దాదాపు పది వేలమంది వైయస్ఆర్సీపీ

02



కోలాహలంగా

## దగ్గుపాటి నామినేషన్

### వాడవాడల్లో జన నీరాజనం

- అనంత దారులన్నీ పసుపుమయం
- శ్రీనగర్ కాలనీ నుంచి జడ్పీ వరకు ఒక్కటే జనం
- నేల ఈనిందా.. చీమల పుట్ట పగిలిందా అన్నవిధంగా జనం
- ఒక్క అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి ఏంటో చూపిస్తా
- చంద్రబాబే నా మార్గదర్శి.. దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్

04




### పార్టీకి ఒక్కొక్కరు గుడ్‌బై చెబుతున్న ప్రధాన నాయకులు

- ఒకవైపు ప్రభుత్వ వ్యతిరేకత
- మరోవైపు ప్రజాప్రతినిధి తీరుపై అసంతృప్తి
- ప్రత్యర్థిగా బలమైన బీసీ నాయకుడు పోటీ
- ఏకమవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు
- 50ఏళ్ల తర్వాత బీసీకి అవకాశం ఇవ్వాలని ఆలోచనలో ఓటర్లు
- తీవ్ర నిరాశ నిస్పృహలో వైసీపీ శ్రేణులు..?

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం వైఎస్సార్‌సీపీలో తనకు ఎదురేలేదనుకున్న ఆ ప్రజా ప్రతినిధికి ఒక్కసారిగా ఆ పార్టీ శ్రేణుల నుంచి అసంతృప్తి జ్వాలలు ఎగిసిపడుతుండటంతో ఏమిచేయాలో దిక్కుతెలియని పరిస్థితి ఆ ప్రజాప్రతినిధిలో నెలకొంది. ఆ ప్రజాప్రతినిధిపై ఉన్న భయమో, అభిమానమో తెలియదు కానీ ఇప్పటివరకు కిమ్మనని పార్టీశ్రేణులు ఎన్నికలు

03

కాలవ నామినేషన్‌కు

## పోటెత్తిన రాయదుర్గం

> బైరవాని తిప్ప కు కృష్ణా జలాలుతెస్తా, రాయదుర్గం అభివృద్ధి చేయడమే నా సంకల్పం
> - కాలవ శ్రీనివాసులు

- భారీ ర్యాలీతో కాలవ శ్రీనివాసులు నామినేషన్
- టిడిపి అభ్యర్థి కాలవ నామినేషన్‌కు హారతులు ఇచ్చి, చిందులేసిన మహిళలు
- దేవి మాత దర్శించుకుని, ర్యాలీలో పాల్గొన్న కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలవ శ్రీనివాసులు నామినేషన్ కు రాయదుర్గం పట్టణంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, కాలువ అభిమానులు, కూటమి కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంతో సముద్రమే ఒప్పొంగిందా అన్నట్లు కనిపించింది. ఎటు చూసినా కూటమి పార్టీల జెండాలు జై బాబు, జైజై కాలవ అంటూ అభిమానులు నినాదాలు చేశారు. పెద్ద సంఖ్యలలో కాలవ నామినేషన్ కు మహిళలు పాల్గొని హారతులు ఇచ్చి చిందులు వేశారు. తెలుగుదేశం



కూటమి అభ్యర్థిని గెలిపించడానికి రాయదుర్గం జన సందోహంతో, ఎక్కడ చూసినా పసుపు జెండాలతో నిండిపోయి ఉంది. పట్టణంలోని బంగి మాంకాలమ్మ మాతను కాలువ కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి ప్రజల మధ్య ర్యాలీలో పాల్గొని రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను

03

వైఎస్ఆర్సిపి నుంచి టిడిపిలోకి భారీగా చేరికలతో

## బెంబేలెత్తుతున్న వైసిపి వర్గాలు

**కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన వైసిపి వర్గాలు**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ రోజు రోజుకు బలం చేకూర్చబడుతుంది. మామూలుగానే కళ్యాణదుర్గం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీకి కంచుకోటగా ఉందనేది అందరికీ తెలిసిందే.



అయితే దుర్గానికి సార్వత్రిక ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఉమ్మడి అభ్యర్థిగా అమిలి నేని సురేంద్రబాబు ఎంట్రీ తో అది మరింత జోష్ పుంజుకుంది. కారణం కళ్యాణదుర్గం నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని మండలాల నుంచి వైసీపీ నుంచి

మిగతా 2లో



అట్టహాసంగా తాడిపత్రిలో

## కేతిరెడ్డి పెద్దారెడ్డి నామినేషన్ ప్రక్రియ

### అశేష జన సందోహం

- తాడిపత్రిలో వేడుకగా సాగిన నామినేషన్ కార్యక్రమం
- నామినేషన్ కు ముందు భారీ ఎత్తున ప్రార్థనలు పూజలు
- ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన హిరాపురం ఫయాజ్ బాషా

**అనంతపురం, మేజర్ న్యూస్ :** జిల్లాలోని అత్యంత ప్రత్యేక మైన నియోజకవర్గ తాడిపత్రి నియోజకవర్గం ప్రధాన పార్టీలు ఇక్కడ తమ బలాబలాలను పరీక్షించుకునేందుకు పెద్ద ఎత్తున పోటీలో నిలుస్తున్నాయి. బుధవారం తాడిపత్రి పట్టణంలో ప్రస్తుత ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి నామినేషన్ ప్రక్రియ అత్యంత వైభవంగా సాగింది. నామినేషన్ కార్యక్రమానికి ముందు సర్వమత ప్రార్థనలతో పూజలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తాడిపత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి వెంట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ విభాగం నాయకులు, హీరాపురం ఫయాజ్ బాషా ట్రస్ట్ అధ్యక్షుడు హీరాపురం ఫయాజ్ తో పాటు రమేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున సందడి

మిగతా 4లో



## రాప్తాడు అభివృద్ధి సునీతమ్మతోనే సాధ్యం

- రాప్తాడులో అభివృద్ధిని పరుగులు పెట్టించే సత్తా సునీతమ్మది
- అభివృద్ధి కావాలంటే.. టీడీపీకి ఓటు వేయండి
- రాష్ట్రాన్ని దృష్టిలో ఉంచుకుని నిర్ణయం తీసుకోండి
- పరిటాల సునీతమ్మతోనే రాప్తాడుకు మంచి జరుగుతుంది

### ఎన్నికల ప్రచారంలో పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోనూ, రాప్తాడులో అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి గెలిపించాలని మాజీ మంత్రి పరిటాల సునీతమ్మ కోడలు, పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా

మిగతా 3లో



## నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

**వైసీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్ అహ్మద్**

**కదిరి, మేజర్ న్యూస్ :** కదిరి నియోజకవర్గ ప్రజలందరి ఆశీస్సులతో నేడు ఉదయం 9.30 గంటలకు పట్టణంలోని నానా దర్గా ప్రాంతం నుండి ప్రారంభమయ్యే నామినేషన్ కార్యక్రమ ర్యాలీకి ప్రతి ఒక్కరూ తరలిరావాలని కదిరి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ బుధవారం పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజక వర్గంలోని మండలాల నాయకులతో సమీక్ష నిర్వహించారు. యువ జన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారటీ (శాప్) చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యే ఈ కార్యక్రమానికి దాదాపు లక్ష మంది జనాభా స్వచ్ఛందంగా తరలి వచ్చే అవకాశం ఉందని అందుకు మన మంతా సిద్ధంగా

మిగతా 2లో



# నామినేషన్ కార్యక్రమానికి తరలిరండి

▸▸ మొదటి పేజీ తరువాయి

ఉండాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ తాను ఏ గ్రామానికి ఎన్నికల ప్రచారానికి వెళ్ళినా ఎవరి నోట విన్నా జగన్.. జగన్.. జగన్.. అనే నామస్మరణ వినపడుతోందన్నారు. ఆయన మీద ఉన్న అభిమానంతోనే ఏ గడపకు వెళ్ళిన వారు మమ్మల్ని సాదరంగా ఆహ్వానిస్తున్న తీరు చూస్తుంటే జగనన్న పాలనకు అద్దం పడు తోందని తెలిపారు. గత పాలన చూశారు. జగన్ పాలన చూశారు. గతంలో ఏది కావాలన్నా జన్మభూమి కమిటీలు సిఫారసు చేస్తేనే పథకాలు అందేవి. జగనన్న పాలనలో అర్హతే ప్రామాణికంగా నాయ కుల ప్రమేయం సైతం లేకుండా సంక్షేమ పథకాలు అందుతు న్నాయని తెలిపారు. కులం, మతం, రాజకీ యాలు చూడకుండా సామాజిక న్యాయం చేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించాలని చూస్తున్న వారికి మన సహకారం అందిం చాలని పిలుపు నిచ్చారు. ఈ సమీక్షలో మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, హిందూపురం పార్ల మెంట్ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి, వివిధ మండలాల నాయకులతో పాటు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వజ్రకరూరులో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వ సతీమణి ఇంటింటా ప్రచారం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గం లోని వజ్రకరూరు మండల కేంద్రంలో యువ జన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వై విశ్వేశ్వర్ రెడ్డి సతీమణి వై. భువనేశ్వరి ఆయనకు మద్దతుగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బుధవారం వజ్రకరూరులో మండల స్థానిక మహి ళా ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి తన భర్తను గెలిపించాలని అభ్యర్థిం చారు. గ్రామంలో ని ప్రతి ఇంటిని సందర్శించి ముమ్మర ప్రచారం చేపట్టగా ఓటర్ల నుంచి ఆమెకు విశేష స్పందన లభించింది. గడప గడపకు తిరిగి వైయస్ జగన్ నేతృ త్వంలోని వైకాపా పాలనలో ప్రజలకు కలిగిన ప్రయోజనాలను భువనేశ్వరి ఓటర్లకు వివరించారు. రాజకీయ పార్టీలు, కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాల ద్వారా ప్రభుత్వ లబ్ధిని అందించినట్లు గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రిగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఉరవకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న వై. విశ్వేశ్వర్ రెడ్డి ఫ్యాను గుర్తుకు తమ ఓటును వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ఎన్నికల ప్రచారంలో పెద్ద ఎత్తున పార్టీ మహిళా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీచర్ ఇంటిలో విద్యా కుసుమం...

### పదవ తరగతిలో 594 మార్కులు సాధించిన నిశాంత్...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఈనెల 22వ తేదీ విడుదల అయిన పదో తరగతి పరీక్షల ఫలితాల్లో స్థానిక నారాయణ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న పి. నిశాంత్ రెడ్డి 600 మార్కులకు గాను 594 మార్కులు సాధించి తన సత్తా చాటాడు. ఇంగ్లీష్ పేపర్ (94/100)మినహా మిగతా అన్ని సబ్జెక్టలలో వందకు వంద మార్కులు సాధించాడు. ఆ విద్యార్థి తల్లి జి. రామ తులసి పామిడి టీసీ ప్రభుత్వ పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్నారు. తండ్రి ఒక ప్రైవేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నారు. తన కుమారుడుకు పదో తరగతి పరీక్షల ఫలితాల్లో అత్యధిక మార్కులు రావడంపైన తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ, సంబరాలు చేసుకుంటున్నారు.

## ఎమ్మెల్యే దుద్దుకుంట నామినేషన్‌కు వేలాదిగా తరలిన వైసీపీ శ్రేణులు

▸▸ మొదటి పేజీ తరువాయి

శ్రేణులతో పాటు, రైతులు, ప్రజానీకం పుట్టపర్తికి తరలి వెళ్లారు. ఆమడగూరు మండలం నుంచి ఇంతవరకు ఏ రాజకీయ పార్టీకి ఇంత భారీ జన సమీకరణ తో నామినేషన్ కార్యక్రమానికి తరలి వెళ్లడం విశేషం. ఇంత పెద్ద ఎత్తున నామినేషన్ కు ప్రజానీకం హాజరు కావడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో తీవ్ర నిరుత్సాహంతో పాటు, ఓటమిని ఒప్పుకున్నట్లు స్వయంనా పార్టీ వారే గుసగుసలు వినపడడం అధికారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఫుల్ జోష్లో ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా మండల వైఎస్ఆర్సిపి నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చిన ప్రజలకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## 30న నాయీ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం..

### పోస్టర్లు ఆవిష్కరించిన ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఈనెల 30 తేదీన నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జయమనెమ్మ కళ్యాణ మండపంలో నాయీ బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. బుధవారం ఇందుకు సంబంధించిన కరపత్రాలను ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం సెక్రటరీ ఎం నరసింహులు, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ ఎం శ్రీనివాసులు రాష్ట్ర సేవా సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ జిఎం విజయభాస్కర్ రాష్ట్ర సేవా సంఘం ప్రచార కార్యదర్శి ఎం రామకృష్ణ జిల్లా ఉపాధ్యక్షుడు యం.లక్ష్మీనారాయణ.జిల్లా కమిటీ యువ నాయకులు ఎం. నాగేంద్ర, నగేష్, గోల్డెన్ మంజు, ఇంద్రనగర్ సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# దగ్గుపాటి ప్రసాద్ నామినేషన్‌కు కదలిన జనసైనికులు.. వీర మహిళలు

### జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ..

### మార్మోగిన పవన్ కళ్యాణ్.. చంద్రబాబు.. మోడీ నినాదాలు...



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఎన్డీఏ కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటప్రసాద్ నామినేషన్ కార్యక్రమానికి జన సైనికులు సంపూర్ణ సంఘీభావంగా కదలి వెళ్లారు. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో స్థానిక రామ్ నగర్ కార్యాలయం నుండి రాంనగర్ అంబేద్కర్ ఫ్లైఓవర్ వరకు వందలాదిగా జనసైనికులు భారీ ర్యాలీగా వెళ్లారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి.. జై చంద్రబాబు.. జై మోడీ నినాదాలతో ర్యాలీ మార్మోగింది. అంబేద్కర్ ఫ్లైఓవర్ నుండి తెలుగు తల్లి విగ్రహం మీదుగా స్థానిక ఆర్డీవో కార్యాలయం వరకు టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలతో నామినేషన్ ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ.. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేస్తామన్నారు. ఎన్డీఏ అభ్యర్థిగా బరిలో నిలిచిన దగ్గుపాటి ప్రసాద్ విజయంలో జనసేన పాత్ర చాలా గననీయంగా ఉంటుందన్నారు. వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపి, ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. అనంతపురం అర్బన్ కూటమి అభ్యర్థి దగ్గుపాటి ప్రసాద్ ను గెలిపించాలని వరుణ్ విజ్ఞప్తి చేశారు. జనసేన జిల్లా నగర కమిటీ నాయకులు, వీర మహిళలు పాల్గొన్నారు.

### వైఎస్ఆర్సిపి నుంచి టిడిపిలోకి భారీగా చేరికలతో

# బెంబేలెత్తుతున్న వైసిపి వర్గాలు

▸▸ మొదటి పేజీ తరువాయి

మండల నాయకులు గ్రామాలలో ప్రముఖ నాయకులు వైసీపీని వీడి టిడిపిలో చేరుతుండడం పట్ల మరింత బలోపేతం అయిందని పార్టీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇదే తరుణంలో నియోజక వర్గంలోని కుందుర్తి మండలం లోని బెస్తరపల్లి బొమ్మజిపల్లి పలు గ్రామాల నుండి మండలంలో పేరుగాంచిన వైసీపీ నాయకులు ఆమెలి నేని ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరడంపై టిడిపి వర్గీయులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. బెస్తరపల్లి గ్రామంలోని 40 కుటుంబాలు బొమ్మద్దిపల్లి గ్రామంలోని 15 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీని వీడి టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిలో పరుశురాంపురం లక్ష్మన్న సీనా పరశురాముడు జితేంద్ర పి నగేష్, ఆగలి, శ్రీరాములు, ఆకలి రవి, ఆగలి తిమ్మరాజు, పవన్ బాబు, ఏ సురేష్, కమ్మ వెంకటేష్, బి మల్లికార్జున, డీకే నగేష్, బికే భూపతి, బి కే శ్రీనివాసులు, కమ్మ వెంకటేష్ బి మల్లికార్జున డీకే నగేష్ బీకే భూపతి బి కే శ్రీనివాసులు వై నాగేంద్ర ఏ చంద్ర రామాంజనేయులు బి కే రమేష్ శ్రీనివాసులు బికే గోపాల్ బుజబాబు వీరంపల్లి ఎల్లప్ప జీవి వెంకటేష్ అగలి లోకేష్ తేజ లింగమయ్యగారి వీరన్న బిటి రామచంద్ర చాకలి చంద్ర అంబయ్యగారి రాజప్ప వై జగదీష్ పార్వతమ్మ నాగన్న మొలకలేడు ఈరన్న బిటి అశోక్ ఆర్ నాగన్న తిప్పేస్వామి మంజు బిటి నారాయణమూర్తి డీకే వెంకటేష్ బి కె రాము దళవాయి ఈరన్న నగేష్ కే బాబు ఎం వంశీకృష్ణ ఏ రఘు డివి అశోక్ బి రవి కృష్ణమూర్తి తూముకుంట మూర్తి బంతుల నాగరాజు తదితర వర్గాలకు చెందిన కుటుంబాలు ఆమె లే నేని సురేంద్రబాబు వైఎస్ఆర్సిపిని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారిని ఉద్దేశించి ఆమెలి నేనే సురేంద్ర బాబు మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని వచ్చిన మా మీద నమ్మకం ఉంచి పార్టీలో చేరిన వారికి పార్టీని నమ్ముకున్న వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన వంతుగా పార్టీ పరంగా ఎల్లవేళలా అండగా ఉంటానని మీ సమస్యలే నా సమస్యగా భావిస్తూ న్యాయం చేస్తానని వారికి భరోసా కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా ప్రజాస్వాయంగా పనిచేస్తుందని అందుకు తమ వంతుగా శక్తివంచన లేకుండా తెలుగుదేశం పార్టీని ఆదరించి కళ్యాణదుర్గంలో నన్ను ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీ సాధించుకునే విధంగా అదేవిధంగా మన చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిని చేద్దామని అందుకు మనమందరం సమిష్టిగా కృషిచేసి ప్రజా శ్రేయస్సును కోరుకుందామని ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అదే విధంగా కళ్యాణదుర్గం మండల పరిధిలోని కాపల్లపల్లి గ్రామానికి చెందిన ఆరు కుటుంబాలు బాల వెంకటాపురం గ్రామానికి చెందిన మూడు కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అదేవిధంగా ఆయా గ్రామాల నుంచి పార్టీ అభిమానంతో వైఎస్ఆర్సిపి ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరడం పట్ల అమిలి నేనే సురేంద్రబాబు సంతోషం వ్యక్తం చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం మీ వంతుగా మన వంతుగా సహకారం అందించి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకొచ్చే విధంగా మనమందరం సైనికుల పనిచేసి గెలిపించుకుందామని అందుకు ప్రతి ఒక్కరూ సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని గెలిపించుకు తీరుదామని ప్రజలకు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిని చేసుకోవాలి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ప్రజా వేదిక వద్ద కళ్యాణదుర్గం బీజేపీ, జనసేన బలపరిచిన తెలుగు దేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబు తనయుడు అమిలి నేని యశ్వంత్ చౌదరి మాట్లాడుతూ మళ్ళీ చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసుకుంటే తప్ప రాష్ట్రం అభివృద్ధి చెందదని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు రావాలంటే తిరిగి ఆయన్నే మనం మళ్ళీ తెచ్చుకుందామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

## 29వ వార్డులో డోర్ టు డోర్ క్యాంపైనింగ్



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు వారి సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు పట్టణ 29వ వార్డులో డోర్ టు డోర్ క్యాంపైనింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ వార్డు పర్యటనలో భాగంగా వారు వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం మేనిఫెస్టో గురించి వాటి ప్రాధాన్యత గురించి వివరించి గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాంకి ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డ్ ఇంచార్జ్ ఎక్స్ కౌన్సిలర్ అంజి, టీడీపీ ముస్లిం మైనారిటీ లీడర్లు, పట్టణ వార్డ్ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ఇంచార్జీలు మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## శ్రీ చిక్కణేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే అభ్యర్థులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం లో బుధవారం జరిగిన శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్స వములో రాయదుర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి రథోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకు న్నారు. వీరి వెనుక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆది సద్గురు ఫర్టిలైజర్స్ చంద్రశేఖర్ రెడ్డి, తుకారాం రెడ్డి, మారంపల్లి రామన్న, రూరల్ బ్యాంక్ మాజీ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, టిడిపి నాయకులు బాలినేని నవీన్ శరభన్న గౌడ్, గోపులాపురం ఆది, నాగభూషణం, అనిల్, వెంకటేశులు తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం

### -గ్రామాల అభివృద్ధి చంద్రన్న తోనే సాధ్యం : జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్ :** వైకాపా పాలనలో గ్రామాల అభివృద్ధి శూన్యం అంటూ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి తాడిపత్రి మండల పరిధిలోని పెద్ద పొలమడ గ్రామంలో బుధవారం ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్రామంలో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల అభివృద్ధి మన చంద్రన్న తోనే సాధ్యమన్నారు. తెలుగుదేశం పార్టీ అన్ని వర్గాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, జేసీ అభిమానులు, జనసేన నాయకులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రాప్తాడు అభివృద్ధి సునీతమ్మతోనే సాధ్యం

▸▸ మొదటి పేజీ తరువాయి

ఆమె అనంతపురం రూరల్ మండలం, పాపంపేట పంచాయతీ, రంగారెడ్డి కాలనీల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు పెద్ద ఎత్తున ఈ ప్రచారంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్తూ బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరిస్తూ ముందుకు సాగారు. మహిళలకు సంబంధించిన పథకాలను వివరిస్తూ.. వాటి వలన కలిగే లబ్ధి గురించి తెలియజేశారు. గత ఐదేళ్లలో రాష్ట్రం, మరీ ముఖ్యంగా రాప్తాడు పరిస్థితి చూశారని.. గతంలో జరిగిన తప్పు మళ్లీ జరగకుండా చేసుకోవాల్సిన బాధ్యత మనపైనే ఉందని జ్ఞాన అన్నారు. టీడీపీ హయాంలో పరిటాల సునీతమ్మ మంత్రిగా ఉన్న సమయంలో ఎంత అభివృద్ధి జరిగిందో ఒకసారి ఆలోచించాలన్నారు. ఈసారి టీడీపీ గెలిపిస్తేనే అందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని.. రాష్ట్రం కూడా బాగుంటుందని జ్ఞాన అన్నారు.

## కాలవ నామినేషన్‌కు పోటెత్తిన రాయదుర్గం

▸▸ మొదటి పేజీ తరువాయి



కూటమి అభ్యర్థులతో కలిసి కాలవ శ్రీనివాసులు సమర్పించారు. అనంతరం విలేకరులతో మాట్లాడిన కాలవ శ్రీనివాసులు రాయదుర్గం నియోజకవర్గ ప్రజలు ఎర్రటి ఎండలు లెక్కచేయకుండా మండే ఎండలో ఊరికే ఉత్సాహంతో తెలుగుదేశం కూటమి అభ్యర్థి అయిన నన్ను గెలిపించడానికి మూడు పార్టీలు ప్రజలు కలిశారన్నారు. రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు మాట ఇస్తున్న రాయదుర్గం అన్ని నియోజకవర్గాల కంటే రాయదుర్గం అభివృద్ధి చెందినంత వరకు శ్రమపడి అభివృద్ధి చేస్తానన్నారు. ముఖ్యంగా రైతులకు, ప్రజలకు హామీ ఇస్తున్న, భైరవాన్ తిప్పకి కృష్ణా జలాలు తెచ్చి రైతు కళ్ళల్లో ఆనందం చూడాలని నా కోరిక అన్నారు. ఉంతకల్లు నిర్మాణ పనులను ప్రారంభిస్తామన్నారు. రాయదుర్గం నియోజకవర్గం ఎడారి ప్రాంతంగా ఉన్న నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు. నియోజకవర్గము నుండి ఇతర రాష్ట్రాలకు వలస పోయే ప్రజలకు అన్ని విధాలుగా ఉపాధిని అందించేందుకు రాయదుర్గాన్ని అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తున్నాను అన్నారు. నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు సాగునీరు అందించడానికి కఠోర శ్రమచేసి రైతులు ప్రజలు కళ్ళల్లో ఆనందాన్ని చూడడాని కోసం అధినేత చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో సాగునీటికి అందిస్తామని ఆయన ప్రజలకు, రైతులకు,హామీ ఇచ్చారు. వెనకబడిన బాలిక కళాశాలలో పనులు పూర్తి చేస్తానన్నారు. పట్టణంలోని ఉర్దూ బాలికల కళాశాల తీసుకొస్తానన్నారు. కనేకల్ మండలం లో డిగ్రీ కళాశాలను తీసుకొస్తామని హామీ ఇచ్చారు. కనేకల్ చెరువు పనులను పూర్తి చేసి, యువతకు ఉపాధి కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. రాయదుర్గం నియోజకవర్గం లో చాలామంది గార్మెంట్ పరిశ్రమ పై ఆధారపడి యువతకు, టెక్స్టైల్ పార్కుకు 50యూనిట్లు ఏర్పాట అయ్యేదానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కృషి చేస్తానన్నారు. స్టీల్ ప్లాంట్ల ను ఏర్పాటు చేసి వేలాది మందికి ఉపాధి కల్పిస్తామన్నారు. నెమకల్లు, హిర్దేహాల్ మధ్యలో ఇనుప కనీజం ఆధారంతో స్టీల్ ప్లాంట్లను ఏర్పాటుచేసి వేలాది మంది యువతకు ఉపాధి కల్పిస్తాన న్నారు. వైద్య రంగానికి మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేస్తామ న్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే రాయదుర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు, రెండవసారి ఎమ్మెల్యేగా నన్ను రాయదుర్గం ప్రజలు గెలిపిస్తారని ఆశిస్తున్నాను అన్నారు. రాయదుర్గాన్ని సంపూర్ణంగా అభివృద్ధి చేసి రాయదుర్గ ప్రజలు రుణం తీర్చుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. అభివృద్ధి చేసిన తర్వాత 2029 లో మళ్లీ దుర్గం ప్రజలను ఓట్లు అడుగుతానన్నారు. ఓడిన గెలిచిన రాయదుర్గాన్ని వదలకుండా ప్రజల మధ్యలో ఉన్న నన్ను ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని రాయదుర్గం నియోజకవర్గం ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రజలకు ఇచ్చిన మాటను నెరవేర్చడమే నా ప్రధాన ఉద్దేశం అన్నారు. అనంతరం రాయదుర్గం ప్రజలు త్వరలో జరగబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థిని గెలిపించి అభివృద్ధికు ప్రజలందరూ తోడ్పడాలని నియోజకవర్గ ప్రజలను ఆయన వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జ్ మహేష్ గౌడ్, బిజెపి నాయకురాలు వసుంధర దేవి, పార్టీల అజయ్ కుమార్, మండల కన్వీనర్, హనుమంత రెడ్డి, పసుపులేటి రాజు, టెంకశాల హనుమంతు, నాగలి రాజు, పెద్ద సంఖ్యలో నాయకులు మహిళలు కార్యకర్తలు ప్రజలు కాలు అభిమానులు పాల్గొన్నారు.

## కాలవ శ్రీనివాసులు నామినేషన్‌కు భారీగా తరలిన నాయకులు, కార్యకర్తలు

**డి హీరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు బుధవారం నామినేషన్ సందర్భంగా హీరే హాళ్ మండలం నుంచి పెద్ద సంఖ్య లో టిడిపి నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మండలంలోని మురిడి ఎంపీటీసీ గంగాధర్ ఆధ్వర్యంలో గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద నుంచి ర్యాలీగా, పెద్ద ఎత్తున 500మంది టిడిపి కార్యకర్తలు నామినేషన్ కార్యక్రమానికి వెళ్లారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పరమేశ్వరప్ప, చిన్న వీర, గోపాల్, జయరాం తదితరులు పెద్ద సంఖ్యలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.



# అసంతృప్తి జ్వాలలు

▸▸ మొదటి పేజీ తరువాయి

సమీపిస్తుండటంతో ఆ ప్రజాప్రతినిధిపై ధిక్కారస్వరాన్ని వినిపిస్తున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది.

### ప్రజాప్రతినిధిపై అసంతృప్తి...

ప్రజాప్రతినిధిపైఅసంతృప్తితో పాటు ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత పెల్లుబుకడం, మరోవైపు స్థానికంగా పార్టీకోసం కష్టపడి పనిచేసినా తమకు సరైన గుర్తింపు ఇవ్వకపోగా అహంకారపు ధోరణిలో వ్యవహరిస్తూ తమను చీపురు పుల్లలాచూస్తున్నారని కొందరు నాయకులు బహిరంగంగానే ఆవేదన వ్యక్తం చేసే పరిస్థితి ఇక్కడ నెలకొంది. ప్రజాప్రతినిధి భారీ ఎత్తున అవినీతి, భూదందా, దౌర్జన్యాలు, పంచాయితీల మాటున భూములను తక్కువ ధరలకే నొక్కేయడం వంటివి ప్రతిపక్షాలు ఆరోపిస్తుండటంతో ప్రజల్లో కూడా వీటిపై అసంతృప్తిగా ఉన్నట్లు కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కష్టపడి గెలిపించి పార్టీకి పూర్వవైభవం తెచ్చినవారికి ప్రాధాన్యత ఇవ్వాల్సింది పోయి కేవలం తమ స్వంతసామాజిక వర్గానికే పెద్దపీట వేశారన్న అభిప్రాయం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల్లో వ్యక్తం అవుతోంది. ధర్మవరం నియోజకవర్గంలో పట్టణంతో పాటు ధర్మవరంరూరల్, బత్తలపల్లి, తాడిమర్రి, ముదిగుబ్బ మండలాలు ఉన్నాయి. అన్ని మండలాల్లోనూ ప్రజాప్రతినిధిపై తమ ఆ పార్టీలోని కొందరు తమ అసంతృప్తిని బహిరంగంగా వెళ్లగక్కుతూ పార్టీని వీడుతున్నారు. ఇప్పటికే ధర్మవరంలోని చేనేత వర్గానికి చెందిన వైసీపీ రాష్ట్ర నాయకుడు గిర్రాజునగేష్ ఓ కౌన్సిలర్ ఓబుళమ్మ భర్త డోలారాజారెడ్డి, ముదిగుబ్బకు చెందిన ఎంపీపీ ఆదినారాయణయాదవ్ పాటు మరో ఎంపీటీసీ మంజునాథ్ వైసీపీకి గుడ్‌బై చెప్పగా మరి కొందరు పార్టీ వీడటానికి సర్వం సిద్ధం అయినట్లు సమాచారం. మరో వారం పదిరోజుల్లో ప్రధాన నాయకులు సైతం వైసీపీకి రాం రాం.. అని చెబుతూ టీడీపీ, బీజేపీలోకి చేరడానికి ఇప్పటికే ఆ పార్టీల నాయకులతో చర్చలు జరిపినట్లు విశ్వసనీయ సమాచారం. దానికితోడు ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థిగా వెనుకబడిన తరగతి వర్గానికి చెందిన (బీసీ) బలమైన నాయకుడు వైసీపీ ప్రత్యర్థిగా పోటీ పడుతుండటంతో వెనుకబడిన వర్గాలంతా ఏకమవుతున్నట్లు సమాచారం. దీంతో వైసీపీలో రోజురోజుకూ గుబులు మొదలైనట్లు ఆ పార్టీలోని కొంతమంది బహిరంగంగా చర్చించుకుంటున్నారు. బీసీ వర్గాలను తమ వైపు తిప్పుకోవడానికి నానాతంటాలు పడే పరిస్థితి వైసీపీలో నెలకొంది. ఇప్పటికే వైసీపీకి గుడ్‌బై చెప్పి రాజీనామాలు చేయగా ఆయా మండలాల్లో కూడా వైసీపీ ప్రధాన నాయకులు రాజీనామాలకు చేయడానికి సన్నద్ధ మవుతున్నట్లు సమాచారం. బత్తలపల్లి మండలంలో బలమైన కుటుంబం గా పేరుపొందిన కృప కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ కోటి సూర్య ప్రకాష్ బాబు, ఆయన సతీమణి కోటి సుధా, ఆయన సోదరులు సైతం వైసీపీకి గుడ్ బై చెప్పి కేంద్ర మంత్రి వికేసింగ్ సమక్షంలో బిజెపిలో చేరారు. దీంతో బత్తలపల్లిలో వైసీపీకి భారీగా దెబ్బ తగిలినట్లు అయింది ధర్మవరం పట్టణానికి చెందిన ప్రముఖ చేనేత వ్యాపారి ప్రజాప్రతినిధి అనుంగు మిత్రుడైన సంధారాఘవ ఆ ప్రజాప్రతినిధిని విభేదించి ఇప్పటికే తెలుగుదేశం పార్టీలోకి టచ్‌లోకి వచ్చారు. ఈయన పరిటాలశ్రీరామ్ ఆధ్వర్యంలో టిడిపి అధినేత చంద్రబాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వైసీపీకి చెందిన జయశ్రీ. ఆనంద్‌తో పాటు మరికొందరు కూడా ఆ పార్టీని వీడి బీజేపీతో కలిసి పని చేస్తున్నారు. జయశ్రీ మాత్రం ఎన్డీఏ అభ్యర్థితో కలిసి చేనేత సమస్యలు వివరించి ఆయన ధర్మవరం వచ్చినప్పుడు ఆయన వెంట పాల్గొన్నారు. అదేవిధంగా వైసీపీకి చెందిన ఓ కౌన్సిలర్ భర్త కూడా టీడీపీ వైపు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని పసిగట్టిన ప్రజాప్రతినిధి ఆ వార్డుకు ఇన్చార్జ్ ను ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది. నేసేపేటకు చెందిన పలువురు చేనేత ప్రముఖులు కూడా వైసీపీని వీడి బీసీ వర్గానికి చెందిన ఎన్డీఏ అభ్యర్థిని బలపరచడానికి సన్నద్ధమైనట్లు తెలుస్తోంది. ధర్మవరం పట్టణానికి చెందిన ఐదారు మంది కౌన్సిలర్లతోపాటు పలువురు ప్రముఖులు కూడా త్వరలో బిజెపి లేదా టిడిపిలో చేరే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

### ద్వితీయశ్రేణి నాయకుల్లో తీవ్ర అసంతృప్తి

ధర్మవరం మండలంలో పలు గ్రామాల్లో ద్వితీయశ్రేణి నాయకులు కూడా తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. సొంతసామాజిక వర్గానికి చెందిన తమకు ఏమి చేశారంటూ తీవ్ర నిరాశ, నిస్పృహాలతో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రజాప్రతినిధిని ఎమ్మెల్యేగా చేయడానికి భారీగా ఖర్చుపెట్టామని, ఖర్చులు కాదుకదా కనీసం తగిన గౌరవం కూడా దక్కలేదని ఆవేదనలో ఉన్నారు. దీంతో మల్కాపురంకు చెందిన ఓ నాయకుడు సైతం అసంతృప్తిలో ఉన్నట్లుతెలుస్తోంది. దీంతో పాటు మరికొన్ని గ్రామాల్లో లోలోపల ఆ పార్టీనాయకులు మథనపడుతూ అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ధర్మవరం మండలంలో గతంలో వైసీపీకి మండల నాయకుడిగా పనిచేసి మంచి వ్యక్తిగా గుర్తింపు కలిగి పార్టీకోసం పనిచేసిన ఆయనను కూడా పార్టీ అధికారంలోకి రాగానే పక్కనపెట్టి గుర్తింపు ఇవ్వలేదనే ఆ గ్రామానికి చెందిన నాయకులు బహిరంగంగానే పలువురి వద్ద ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.

### ప్రముఖ నాయకులకు అవమానం

ఇటీవల జగన్ వచ్చిన సందర్భంగా జగన్ కలవడానికి వారిలో ఒకరికి మాత్రం అవకాశం కల్పించడం. ఆ దంపతులు అవమానకరంగా భావించినట్లు తెలుస్తోంది. అదేమండలంలో ద్వితీయశ్రేణి నాయకులు కూడా పార్టీ కోసం కష్టపడి అధికారంలో వస్తే అధికారంలోకి రాగానే ఎవరూ కూడా మమ్మల్ని పట్టించుకోవడం లేదని బహిరంగంగానే ఆ నాయకులు విమర్శలు గుప్పిస్తున్నారు. పార్టీకోసం ఖర్చుపెట్టుకుని తిరిగామని అధికారంలోకి రాగానే కొం తమందికి మాత్రమే ప్రియారిటీ ఇచ్చి మాలాంటి వాళ్లని గాలికివదిలేశారన్న విమర్శలు పలువురు వద్ద వా పోతున్నట్లు తెలుస్తోంది.

### ముదిగుబ్బ మండలంలోనూ అసంతృప్తి

ముదిగుబ్బ మండలంలో గత పదేళ్ల నుంచి వైసీపీదే ఆధిక్యత కనిపిస్తోంది. అటువంటిది గత కొన్నినెలలుగా ప్రజాప్రతినిధి తీరుపై ఆ పార్టీ నాయకులు ఆసంతృప్తి ఉన్నట్లు తెలుస్తోంది. ముదిగుబ్బలో ఐఏఎస్ రామాంజినేయులు ఆయన బతికిఉన్నంత కాలం వెనుకబడిన వర్గాల అంతా ఆయన వెంట ఉండి పార్టీ పట్ల విధేయత చూపేవారని ముదిగుబ్బ వాసులు తెలుపుతున్నారు. ఆయన మృతిచెందిన తర్వాత ఆ కుటుంబాన్ని పట్టించుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. దీంతో బీసీ వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత భావం నెలకొన్నట్లు సమాచారం. ఆ మండలంలో కూడా జంపింగ్ల సంఖ్య పెరిగే అవకాశం ఎక్కువగా ఉందని ఆపార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. శనివారం బీసీవర్గానికి చెందిన ఎంపీపీ ఆదినారాయణయాదవ్ పాటు మరో ఎంపీటీసీ మంజునాథ్ ఆపార్టీకి గుడ్‌బై చెప్పగా మరికొందరు వైసీపీ నాయకులు కూడా పార్టీ పదవులకు సైతం గుడ్‌బై చెప్పేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. వీరు మరో రెండుమూడు రోజుల్లో బీజేపీ తీర్థం పుచ్చుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేసుకున్నట్లు తెలుస్తోంది. ఇదే మండలంలో ఆ పార్టీ మండల నాయకుడిదే హవా జరగడం, ఆయన వ్యవహారశైలి ఒకానొకదశలో అధికారులపై కూడా దురుసుగా ప్రవర్తించిన సంగతి కూడా తెలిసిందే. సొంతసామాజిక వర్గానికి చెందిన ఆ నాయకుడి కనుసన్నల్లోనూ ఆ మండలంలో కార్యకలాపాలు జరిగే పరిస్థితి ఉందని బాహాటంగానే చర్చించుకుంటున్నారు. బీసీలతో పాటు మిగిలిన వర్గాలకు ఎటువంటి సహాయసహకారాలు అందించకుండా తన స్వాలాభం చూసు కుంటున్నట్లు ఆరోపణలు ఉండటం కూడా అక్కడ అసంతృప్తికి ప్రధాన కారణంగా మిగులుతోంది. ఇంకా ఆ మండలంలో ద్వితీయ శ్రేణి నాయకులు కూడా అధికారపార్టీని వీడేందుకు సన్నద్ధం అయినట్లు ఆ పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది. వీటితో పాటు చిత్రావతి బాలెన్సింగ్ రిజర్వాయర్ ముంపు పరిహారం విషయంలో సొంతపార్టీకి చెందిన వారికి కూడా కొంతమందికి పరిహారం అందక పోవడంతో వారు కూడా అసంతృప్తిగా ఉన్నట్లు తెలుస్తోంది. అదేవిధంగా జిల్లేడుబండ రిజర్వాయర్ ముంపు రైతులకు కూడా పరిహారం అందలేదని ఆయా గ్రామాల రైతులు సైతం ఆపార్టీపై మండిపడుతున్నట్లు సమాచారం. మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాల సమీపంలో పేదల ఇళ్లస్థలాలను అధికారపార్టీ నాయకులు దౌర్జన్యంగా లాక్కోవడంతో అక్కడున్న సామాన్య కార్యకర్తలు సైతం అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం.

### ఏకమవుతున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు

ప్రస్తుత సార్వత్రిక ఎన్నికలలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు ఏకమవుతుండటం శుభపరిమాణంగా భావిం చవచ్చు. అందుకు ప్రధానకారణం 50ఏళ్ల తర్వాత నరేంద్రమోదీ, అమిత్‌షాకు అత్యంత సన్నిహితుడు బలమైన బీసీ వర్గానికి చెందిన సత్యకుమార్ యాదవ్ ధర్మవరం అసెంబ్లీ ఎన్నికల బరిలో ఎన్డీఏ అభ్యర్థిగా నిలబడడమే. ఎన్నో ఏళ్ల తర్వాత బీసీ వర్గాలకు అవకాశం రావడం జాతీయస్థాయిలో ఎన్నో ప్రభుత్వ పథకాలు తీసుకువచ్చి ధర్మవరాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తారన్న నమ్మకంతో ఆయా వర్గాలు ఉన్నాయి. దీంతో ధర్మవరాన్ని అభివృద్ధి వైపు నడిపిం చాలంటే ఒక్క సత్యకుమార్ యాదవ్ ద్వారానే సాధ్యమవుతుందన్న అభిప్రాయాన్ని నియోజకవర్గ ప్రజలు వ్యక్తం చేసున్నారు.

## గుమ్మనూరు జయరాంను అఖండ మెజార్టీతో గెలిపించుకుంటాం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** 29వ వార్డు ఇంచార్జ్ అయిన అంజి ఆహ్వాన మేరకు ప్రచారంలో భాగంగా గుంతకల్లు నియోజకవర్గ ఎండిఏ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన గుమ్మనూరు జయరాం సోదరులు శ్రీనివాసులు మరియు నారాయణ స్వామి హాజరై 29వార్డులో డోర్ టు డోర్ వెళ్లి ప్రజలను కలవడం జరిగింది.



29వార్డు ప్రజలందరు కూడా స్పందించి ఏకపదంతో మన గుమ్మనూరు జయరాంను అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని చెప్పడం జరిగింది.

## అట్టహాసంగా తాడిపత్రిలో కేతిరెడ్డి పెద్దారెడ్డి నామినేషన్ ప్రక్రియ




▸▸ మొదటి పేజీ తరువాయి

నెలకొంది. ప్రజలకు అభివాదం చేస్తూ వారు భారీ ఎత్తున పాదయాత్రతో తహసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీని నిర్వహించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎప్పుడు జరగని విధంగా ఆయన నామినేషన్ కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. అశేష జనవాహిని మధ్య జరిగిన నామి నేషన్ ప్రక్రియకు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. ప్రధాన ఆకర్షణగా హీరాపురం ఫయాజ్ బాషా నిలిచారు. అన్ని కులాల మతాల వర్గాల వారిని కలుపుకుంటూ పోతున్న ఆయన ప్రధాన మైన వ్యక్తిగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పేదలకు అండగా నిలిచి ఆయన వారి కష్టసుఖాల్లో ఒకరిగా ఉండడంతో పెద్ద ఎత్తున ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా ర్యాలీ తాసిల్దార్ కార్యాలయం వరకు జరిగింది. అనంతరం ఎన్నికల అధికారికి వారు తమ నామినేషన్ పత్రాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు పార్టీ అభిమానులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అనంతపురం వైఎస్ఆర్ సీపీ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన మాలగుండ్ల శంకర నారాయణ




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** అనంతపురం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా మాలగుండ్ల శంకర నారాయణ అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తన నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. మొదట శంకర నారాయణ తన నివాసంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించడం జరిగింది. అనంతరం అనంతపురం నగరంలోని నందిని హెూటల్ వద్ద నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు వేలాది మంది కార్యకర్తలు, నాయకులు,అభిమానులు తరలిరాగా భారీ జన సందోహం మధ్య ర్యాలీగా వెళ్లి కలెక్టర్ ఆఫీస్ లో తన నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ కార్యక్రమానికి అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, హిందూపురం ఎంపీ గోరంట్ల మాధవ్ , ఉరవకొండ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి ,మాజీ ఏడిసిసి బ్యాంక్ చైర్మన్ పామిడి వీరాంజనేయులు, అనంతపురం జిల్లా జెడ్పీ చైర్మేన్ బోయ గిరిజమ్మ, ఎమ్మెల్సీ మంగమ్మ , అనంతపురం నగర మేయర్ వసీం ,అనంతపురం కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు రాజహంస శ్రీనివాసులు, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య,వైసిపి పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ రాగే పరుశురామ్ ,వైసిపి యువ నాయకుడు బిసి రమేష్ గౌడ్,శంకర నారాయణ సోదరులు మాలగుండ్ల రవీంద్ర, మాలగుండ్ల మల్లికార్జున, శివబాల, లాయర్ పద్మ ముఖ్య అతిథులు పాల్గొనడం జరిగింది. నందిని హెూటల్ వద్ద నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు భారీ ర్యాలీతో వెళ్లి అనంతపురం కలెక్టర్ ఆఫీస్‌లో తన నామినేషన్ దాఖలు చేశారు.కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో వై.ఎస్.ఆర్.సి.పి తరపున అనంతపురం పార్లమెంట్ స్థానానికి మాలగుండ్ల శంకర్ నారాయణ నుంచి నామినేషన్ పత్రాలను జిల్లా ఎన్నికల అధికారి మరియు అనంతపురం పార్లమెంటరీ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి డాక్టర్ వినోద్ కుమార్ నామినేషన్ పత్రాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### కోలాహలంగా

## దగ్గుపాటి నామినేషన్

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** నేల ఈనిందా.. చీమల పుట్ట పగిలిందా అన్న విధంగా జనం.. శ్రీనగర్ కాలనీ నుంచి జడ్పీ కార్యాలయం వరకు పసుపుమయం... ఎటు విన్నా జై దగ్గుపాటి నినాదాలే.. భారీ గజమాలలు.. ఈలలు కేకలు.. డప్పుల శబ్దాలు.. ఇదీ అర్బన్ టీడీపీ అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ నామినేషన్ మహెూత్సవం జరిగిన తీరు. బుధవారం వేలాదిగా తరలివచ్చిన జన సందోహం మధ్య దగ్గుపాటి నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా దగ్గుపాటి కార్యాలయంలో





సర్వమత ప్రార్థనలు చేశారు. అనంతరం మత పెద్దల నుంచి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆ తర్వాత వేలాది మంది కార్యకర్తల నడుమ ర్యాలీ ప్రారంభమైంది. పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, జనసేన జిల్లా అధ్యక్షుడు టీసీ వరుణ్, బీజేపీ నేత లలిత్ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. దగ్గపాటి ఇంటి వద్ద నుంచి నగర వీధులు మొత్తం పసుపు మయంగా మారాయి. బాణా సంచా కాలుస్తూ, డప్పులు వాయిస్తూ, ఈలలు కేకల మధ్య ర్యాలీ సాగింది. భారీ గజమాలలు వేసి శ్రేణులు అభిమానం చాటుకున్నారు. శ్రీనగర్ కాలనీ నుంచి అంబేద్కర్ ఫ్లైఓవర్ మీదుగా ర్యాలీ సాగింది. కనుచూపు మేర నిండిపోయిన పసుపు జెండాలు కనిపించాయి. నామినేషన్ కార్యక్రమంలో బీజేపీ, జన శ్రేణులు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. యువకులు నగరంలో టీడీపీ జెండాలతో బైక్ ర్యాలీలు నిర్వహించారు. నామినేషన్ సందర్భంగా పోలీసులు నగరంలో కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి నామినేషన్ వేయడానికి వెళ్లారు. నామినేషన్ అనంతరం దగ్గుపాటి మాట్లాడుతూ ఈ స్థాయిలో జన స్పందన తాను కూడా ఊహించలేదన్నారు. ఈ స్పందన చూసిన తర్వాత తాము విజయం గురించి ఆలోచించడం లేదని.. మెజార్టీ ఎంతన్నది చూస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరు తన మనిషిగా భావిస్తూ నన్ని నడిపిస్తున్నారని దగ్గుపాటి అన్నారు. అభివృద్ధి విషయంలో చంద్రబాబే నాకు మార్గదర్శి అని.. ఆయన సహకరంతో అభివృద్ధి చేస్తానని చెప్పారు. ప్రజలు ఒక్క అవకాశం ఇవ్వాలని.. తన మార్క్ అభివృద్ధి అనంతపై ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వేలాదిమంది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### విశ్వను వీడని

# ఓటమి భయం..



**కబ్జాలు, గాలిమరల్లో తనయుడి పాత్ర పై అనుమానాలు...**

> మాజీ కమ్యూనిస్టు నాయకుడు, మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డికి ఈసారి కూడా ఓటమి భయం పట్టుకుందని ఆ పార్టీ శ్రేణులే పలుచోట్ల బాహాటంగా చర్చించుకుంటున్నారు. అందుకు సవాలక్ష కారణాలు లేకపోలేదని, నామినేషన్ రోజే స్పష్టంగా పార్టీలో అసంతృప్తి వెలుగు చూడడం గమనార్హం.

### నామినేషన్ రోజే స్పష్టంగా బయటపడిన అసంతృప్తులు...

### ఉరవకొండలో నేతల వద్ద వేలకోట్లు ఉన్న అభివృద్ధి సున్నా...

**అనంతపురం (ఉరవకొండ) మేజర్ న్యూస్ :** విశ్వ ఓటమి భయానికి గల కారణాల పై మేజర్ న్యూస్ పరిశీలన చేయగా అందులో మొదటి కారణంగా ఆయన తనయుడు అత్యుత్సాహం, భూ కబ్జా కోరులకు వంత పాడడం, గాలిమరల్లో వాటాలు, నియోజకవర్గంలో ఎక్కడ వెంచర్ వేసినా అక్కడ మామూళ్లు ముట్ట చెప్పాల్సిందే అన్న ఆరోపణల ఉన్నాయి. ఉరవకొండ తో పాటు పలు నియోజకవర్గాల్లో ల్యాండ్ సెటిల్మెంట్లు వెరసి విశ్వ కు వీడని ఓటమి భయం లో ఒక కారణమైతే.. మరో విషయం విశ్వకు కంటిమీద కునుకు రాకుండా చేస్తోందని తెలిసింది. అది ఏంటి అని మేజర్ న్యూస్ పూర్వ పరాలు పరిశీలించగా గతంలో అన్ని తానై చూసుకుంటున్న మధు ప్రస్తుతం ఆయనకు దూరం కావడమే కాకుండా, తండ్రి కొడుకుల అవినీతిని మీడియా సమావేశంలో బహిర్గతం చేశారు. దానికి తోడు మధుసూదన్ ప్రస్తుతం కాంగ్రెస్ అభ్యర్థిగా

ఉరవకొండలో నామినేషన్ దాఖలు చేయడంతో ఉరవకొండ ప్రజలు క్షుణ్ణంగా పరిశీలిస్తూ ఈసారి కూడా విశ్వకు ఓటమి చవిచూపించాలనే ఆలోచనలో ఉన్నారని తెలిసింది. ఇలా చెప్పుకుంటూ పోతే విశ్వ ఓటమి భయానికి సంబంధించిన కారణాలు చాలానే ఉన్నాయి. ఏదేమైనా ఉరవకొండలో ప్రజల తరపున ముఖ్య భూమిక పోషించాల్సిన మాజీ కమ్యూనిస్టు నాయకుడు విశ్వేశ్వర్ రెడ్డి రూ. వేల కోట్లు సంపాదించుకున్నా.. నియోజకవర్గంలో పెద్దగా చేసింది ఏమీ లేదన్న బహిరంగ విమర్శలకు కొదవలేదు. ఉరవకొండ నియోజకవర్గానికి సంబం ధించిన మరో విశ్లేషణాత్మక కథనంతో మేజర్ న్యూస్ పాఠకుల ముందుకు..

## నా జీవితం ప్రజలకు అంకితం...

### నా ఆస్తులు ప్రజలకు పంచడానికి నేను సిద్ధం.. చంద్రబాబు.. పరిటాల సునీత సిద్ధమా..?

### 50 వేల మెజారిటీతో గెలిపించి రాప్తాడులో వైసిపి జెండా ఎగురవేద్దాం..

### కోలాహలంగా తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నామినేషన్..

### భారీగా తరలివచ్చిన వైసిపి శ్రేణులు...



**అనంతపురం మేజర్ న్యూస్:** నా జీవితం ప్రజలకు అంకితం చేశా... నా ఆస్తులను ప్రజలకు పంచడానికి నేను సిద్ధం. చంద్రబాబు నాయుడు.. పరిటాల సునీత సిద్ధమా... అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అన్నారు. జగనన్న సైనికుడిగా... రాప్తాడు సేవకుడిగా పనిచేస్తున్న తనను 50వేల మెజారిటీతో గెలిపించి రాప్తాడులో వైసిపి జెండా ఎగురవేద్దామని ప్రకాష్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గం నలుమూలల నుంచి వైసీపీ శ్రేణులు వేలాదిగా తరలివచ్చారు. రాప్తాడు నాలుగు రోడ్ల కూడలి నుంచి తహసిల్దార్ కార్యాలయానికి చేరుకొని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, జడ్పీ చైర్పర్సన్ బోయ గిరిజమ్మ, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, రూరల్ మండలం జడ్పిటిసి చంద్ర, సానే రాజారెడ్డి, ఆర్ ఓ వసంత బాబుకు నామినేషన్ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, ఎమ్మెల్సీ మంగమ్మ, జడ్పి చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, డిప్యూటి మేయర్ కోగటం విజయభాస్కరెడ్డి, రాగే పరుశురాం, భానుమతి, వెన్నపూస రవీంద్రారెడ్డి, పామిడి వీరా, శివబాల, మండల కన్వీనర్లు, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, అభిమానులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రజలు, పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. 30 వేల కుటుంబాలకు ఉపాధి కల్పించడానికి సిద్ధంగా ఉన్నా. నా జీవితంలో కష్టార్జితమంతా పేదలకు పంచిపెట్టా. అలాంటిది నేను అక్రమంగా సంపాదించానని పరిటాల సునిత అంటోంది. ఉచిత బోర్లు వేశా. పేరూరు డ్యాంకు కాలువ తవ్వా, బోగినేపల్లి చెరువు, గంగలకుంట చెరువుకు కాలవ తవ్వా. కోవిడ్ సమయంలో నాలుగు కోట్లు ఖర్చు చేశా. లక్ష ఎకరాలకు సాగు నీరు ఇవ్వాలని మూడు రిజర్వాయర్లు తీసుకొచ్చా. తోపుదుర్తి, దేవరకొండ, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్లు తీసుకొచ్చానన్నారు. నియోజకవర్గంలో ఇల్లు లేని ఏ ఒక్క కుటుంబము ఉండకూడదని భావిస్తున్నా.. మీ అందరి ఆశీస్సులు నాకు కావాలి. జగనన్న మరో 20 ఏళ్లు మకుటం లేని మహారాజుల రాష్ట్రాన్ని పాలిస్తారన్నారు.

## వైఎస్ఆర్సిపిలో చేరిన బిజెపి తలుపుల మండలాధ్యక్షుడు

**– వైసిపి కండువా వేసి ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్**



కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని బడుగు బలహీన వర్గాలకు సామాజిక న్యాయం చేస్తున్న సీఎం జగనన్న నాయకత్వాన్ని బల పరచాలని తలుపుల బిజెపి మండల అధ్యక్షుడు ఆది నారాయణ బుధవారం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకు న్నారు. కదిరి పట్టణంలోని వైసిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బూల్, హిందూ పురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వజ్ర భాస్కర్ రెడ్డి లు కండువా వేసి పార్టీలకు సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కదిరి నియోజ వర్గంలో ఎమ్మె ల్యే అభ్యర్థి బి ఎస్ మక్బూల్ విజయానికే కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా రాష్ట్రంలోని నిరుపే దలకు సంక్షేమాభి వృద్ధిని పంచిపెడు తున్న సీఎం జగనన్న మరోసారి ముఖ్యమంత్రి చేయడానికి నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి షాకీర్, తలుపుల ఎంపీపీ రఫీ నాయక్, వైఎస్ఆర్సిపి నాయకులు కుర్లి శివారెడ్డి, అడ్వకేట్ వెంకటరమణారెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జన నేత కోసం జన జాతరగా సాగిన వైసీపీ శ్రేణులు

**– నామినేషన్ దాఖలు చేసిన వైయస్సార్సీపి అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: పుట్టపర్తి శాసనసభ్యులు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి బుధవారం పుట్టపర్తి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి గా నామి నేషన్ వేసిన సందర్భంగా పుట్టపర్తి పట్టణం వైసిపి మాయమైంది. పుట్టపర్తి శాసన సభ్యులు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సత్యమ్మ సర్కిల్ నుండి ఆర్డీవో కార్యాలయం వరకు కార్యకర్తలతో కలిసి భారీ ర్యాలీ గా వెళ్ళారు. అనంతరం మాట్లాడుతూ ప్రజలందరి ఆశీస్సులతో జగనన్న నాయకత్వంలో పుట్టపర్తి నియోజక వర్గాన్ని గొప్పగా అభివృద్ధి చేసుకున్నాం. జగనన్న ముఖ్యమంత్రి గా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి అభావృద్ధి చెందుతుంది పేద వర్గాలకు సంక్షేమం అందుతుంది. 15 సంవత్సరాలు ఎమ్మెల్యే గా ఉన్న దుర్మార్గుడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా గ్రామాల్లో అబద్ధాలు ప్రచారం చేస్తున్నాడు. మీ బిడ్డ శ్రీధర్ రెడ్డి నాయకత్వంలో పుట్టపర్తి నియోజకవర్గంలో 26000 జగనన్న ఇండ్లు నిర్మించుకున్నాం. పుట్టపర్తి నియోజకవర్గంలో సాగు తాగు నీటి కష్టాలు ఉండకూడదు అని 864 కోట్లతో హంద్రీ నీవా కాలువల ద్వారా 193 చెరువులకు కృష్ణ జలాల అందించడానికి పనులు ప్రారంభించుకున్నాం. ఎక్కడా లేని విధంగా పుట్టపర్తి నియోజకవర్గానికి ముడు జాతీయ రహదారులతో పుట్టపర్తి నియోజకవర్గం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వేయించి మీ బిడ్డ మీ శ్రీధర్ రెడ్డినీ పుట్టపర్తి ఎమ్మెల్యేగా బోయ శాంతమ్మని హిందూపూర్ ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో హిందూపూర్ ఎంపి అభ్యర్థి శాంతమ్మ మాజి ఎమ్మెల్యే కడపల మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# నన్ను ఆశీర్వదించండి..

**–ధర్మవరంలో అభివృద్ధి ఎలా చేయాలో చేసి చూపిస్తా – ఓటర్లతో బీజేపీ ఉమ్మడిఅసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్‌యాదవ్**



**ధర్మవరం మేజర్ న్యూస్ :** వెనుకబడిన వర్గానికి చెందిన తనకు నన్ను ఆశీర్వదించండి. ధర్మవరాన్ని అభివృద్ధి ఎలా చేయాలో చేసి చూపించడమే కాకుండా అవినీతి, భూదందాకోరులను తరిమికొడదామని బీజేపీ ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 36,37,38 వార్డులతో పాటు ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డుల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయా వార్డుల ప్రజలు సత్యకుమార్కు నీరాజనాలు పలికారు. హారతులు ఇచ్చిస్వాగతాలు పలికి తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. వార్డుల్లో వృద్ధులు, వికలాంగులు వివిధ వర్గాల వద్దకు నేరగాఆ వెళ్లివారి క్షేమసమాచారలు తెలుసుకొని వారికి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడు తూ.. ధర్మవరంలో 50 ఏళ్ల తరువాత బీసీ వర్గానికి చెందిన తనకు పోటీ చేసే అవకాశం మీ అందరి ఆశీస్సుల వల్ల ఆ అదృష్టం తనకేకల్గిందన్నారు. ఈ ఎన్నికలలో తనను ఆశీర్వదించి గెలిపిస్తే ధర్మవరంలో అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో చేసి చూపిస్తానన్నారు. తాను మాటలు మనిషినికాదని చేతల మనిషిని అన్నారు. తనకున్న పరిచయాలతో కేంద్రం, రాష్ట్రం నుంచి అనేక పథకాలు తీసుకు వచ్చి ఆ పథకాలు ప్రతింటికి చేరేలా దగ్గరుండి చూసుకునే బాధ్యత తనదే నన్నారు. ధర్మవరంలోని ప్రజలు సున్నితమైన వారని వారికి తగ్గట్టుగానే ప్రజా పాలన అందించిన ప్రజల మన్ననలు అందించేవిధంగా ప్రయత్నిస్తానన్నారు. ప్రస్తుత వైఎస్ఆర్ కాంగ్రెస్ పాలనలో అటు రాష్ట్రంలో ఇటుధర్మవరంలోనూ, అరచకాలు, అవినీతి, కబ్జాలు, దౌర్జన్యాలు రాజ్యమేలుతున్నా యన్నారు. ఎవరైనా ఏదైనా ప్రశ్నిస్తే కేసులు పెట్టి హింసించడమే వీరి పరమావధిగా పెట్టుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ఎన్టీఆర్ కల్చరల్అసోషియేషన్ రాష్ట్ర కన్వీనర్ ఎల్ నరేంద్రచౌదరి, టీడీపీ, బీజేపీ నాయకులు కమతం కాటమయ్య, గోనుగుంట్ల విజయ్ కుమార్, కొత్తపేట అది పణికుమార్, పరిశేసుధాకర్, మాదనసుబ్బయ్య, బీజేపీ నాయకులు జింకాచంద్ర, సాకేఓబుళేశు, జనసేన నాయకులు బాలక్రిష్ణ తదితరులుపాల్గొన్నారు.



## అట్టహాసంగా సవితమ్మ నామినేషన్ మహోత్సవం

**– సవితమ్మ నామినేషన్ జాతరను తలపించిన పెనుకొండ – – తరలివచ్చిన పసుపుదళం, జనసైనికులు, బీజేపీ నాయకులు**

**– జనసంద్రంతో సాగిన భారీ ర్యాలీ – అశేష జనవాహిని మధ్య కిక్కిరిసిన పెనుకొండ పట్టణం**







**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ నియోజకవర్గం పెనుకొండ పట్టణ కేంద్రంలో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నామినేషన్ సందర్భంగా పట్టణంలో వినాయకుని దేవాలయం ఆంజనేయస్వామి, ఐముక్తేశ్వర స్వామి దేవాలయం, శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయం దర్గా, చర్చి నందు ప్రత్యేకమైన పూజలు నిర్వహించారు.
అనంతరం పెనుకొండ పట్టణంలో రామభద్ర దేవాలయంలో పూజలు నిర్వహించి ర్యాలీగా శ్రీకృష్ణదేవరాయ సర్కిల్ మరియు దర్గా సర్కిల్, అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా వేలాదిమంది తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలతో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ, హిందూపురం పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి బి కే పార్థసారథి, జిల్లా అధ్యక్షులు కొల్లకుంట అంజినప్ప, నియోజకవర్గ పరిశీలకులు నరసింహారావు ర్యాలీగా వస్తూ పెనుకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు చేరుకొని ఎన్నికల నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ తెలుగుదేశం జనసేన, బిజెపి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు ప్రజానీకం పాల్గొన్నారు.

## జన సునామి నడుమ కూటమి అభ్యర్థి ఎమ్మెస్ రాజు నామినేషన్ దాఖలు

**– పట్టణమంతా పార్టీ శ్రేణుల జెండాలతో పసుపు మయం**

**– భారీ ర్యాలీతో కదలిన పార్టీ శ్రేణులు**

మడకశిర మేజర్ న్యూస్ : జన సునామి నడుమ కూటమి అభ్యర్థి ఎమ్మెస్ రాజు మంగళవారం తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో దాఖలు చేసారు. తొలుత పట్టణంలోని అభ్యర్థి రాజు సతీమణితో కూడిరాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితర పార్టీ ప్రముఖులతో పాటు పట్టణంలో ప్రాచుర్యం పొందిన ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వాల్మీకి విగ్రహానికి పూలమాలను వేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఉంటున్న కూటమిపార్టీ శ్రేణులతో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టారు. తమ అభిమాన నేతలు గుండుమలను అభ్యర్థి రాజులను అభిమానులు భుజంపై ఎక్కించు కొని చిందులేస్తూ తెలుగు తమ్ముళ్లు ఆనంద డోలికల్లో తేలిపోయారు. ఈ సందర్భం గా ప్రజా జాతర నుందేసించి రాష్ట్ర తెదేపా ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, అభ్యర్థి రాజులు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలో చేసినటువంటి అభివృద్ధి తప్ప ఈ వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి జరగలేదని నేతలు విమర్శలు గుప్పించారు. టిడిపి ప్రభుత్వం ఏర్పడగానే ఈ ప్రాంతంలో గాడి తప్పిన ప్రజాస్వామ్యాన్ని చక్కదిద్ద డానికి తొలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నా తమ్ముడు రాజును భారీ మెజార్టీతో గెలిపించి శాసన సభకు పంపించాలని, పార్లమెంట్ అభ్యర్థి పార్థసారథిని సైతం మడకశిర నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ అందించి మడకశిర ప్రాంత సత్తాను నిరూపించుకోవాలని పిలుపు చ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అగళి జెడ్పిటిసి ఉమేష్, కన్వీనర్లు మద్దన



కుంటప్ప,మాజీ జెడ్పిటిసి నరసింహ మూర్తి,మాజీ ఎంపీపీ కృష్ణమూర్తి, సర్పంచు లు, కౌన్సిలర్లు,పార్టీ సీనియర్ నాయకులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల భూములు కొట్టేయడానికి వైసీపీ కుట్ర జీఓలు

**-ముదిగుబ్బలో 1050 మెగావాట్ల విద్యుత్లో బారీ అవినీతి**
**-బీజేపీ అభ్యర్థి సత్యకుమార్**
**చేనేత పరిశ్రమలో మార్పులు తీసుకురాగల శక్తి సత్యన్నకు ఉంది**
**-పరిటాలశ్రీరామ్**



**ధర్మవరం మేజర్ న్యూస్** ఇప్పటికే అవినీతి, భూదందాలకు అలవాటుపడిన వైసీపీ రైతుల భూములు కూడా కొట్టేయడానికి కుట్ర జీఓలు తీసుకువచ్చి రైతుల నడ్డి విరచడానికి కుయుక్తులుపన్నిందని ఉమ్మడి బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో కేతిరెడ్డిపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. సోలార్ మాటున బారీ భూ కుంభకోణానికి తెరతీశారని ఆయన ఆరోపించారు. ముదిగుబ్బ మండలంలో సోలార్ ప్లాంటు ఏర్పాటుచేయడానికి 1050 మెగావాట్లకు అనుమతిం చిందన్నారు. అయితే ఈ ఏడాది ఫిబ్రవరి 6న ఓ చీకటి జీఓ తెచ్చిప్రైవేటు భూమలను కాజేసి రైతుల నోట్లో మట్టి కొట్టడానికి పన్నాగం పన్నారన్నారు. సోలార్ మ సుగులో ఇదొక భారీ మోసమన్నారు. ఒక్కొమెగా వాట్ కు మూడెకరాలు అవసరం ఉండగా ఆరు ఎకరాలు సేకరించడంలో అంతర్యమేమిటని ప్రశ్నించారు. మిగిలిన మూడు ఎకరాల చొప్పున లక్షల ఎకరాలు దోచేయడానికి పన్నాగం పన్నారన్నారు. ఒక ఎకరానికి రూ.30వేలు ప్రభుత్వం చెల్లిస్తుండగా అందులో రూ.15వేలు రైతులకు ఇస్తామని ఒప్పుకుని మిగిలిన రూ.15వేలు చొప్పున కోట్లాదిరుపాయిలు కాజేయడానికి పన్నాగం పన్నారన్నారు. తెలంగాణాలో దరణి కంటే పదిరెట్లు ఎక్కువగా అవినీతి చేయడం దుర్మార్గమైన చర్య అన్నారు. తాను పేకాట ఆడటానికి శ్రీలంక, చెన్నైకు పోవడం లేదన్నారు. నేను ఇక్కడ లేకపోయిన సంబంధిత మం త్రులే ఇక్కడికి వచ్చి అభివృద్ధిని చూపించే శక్తి సామర్థ్యాలు తమ ప్రభుత్వానికి ఉం టాయన్నారు. నా వ్యక్తి గత విషయాలలోవేలు పెడితే సహించే ప్రసక్తే ఉండదన్నారు. పరిటాల శ్రీరామా మాట్లాడుతూ.. సత్యన్న నామినేషన్కు టీడీపీ, జనసేన, బీజేపీ అభిమానులు, నాయకులు, నియోజకవర్గ ప్రజలు బారీ ఎత్తున తరలిరావడం ర్యాలీకూడా అనుకున్నసమయం మించిపోవడం చివరికి ఆటోలో ఎక్కి నామినేషన్ వేశామంటే ప్రజాస్పందన ఎలాఉందో ఇప్పటికే ప్రత్యర్థి పార్టీకి అర్థమైపోయిందన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసిన సమస్యలు తాండవిస్తున్నాయని వీటిని పరిష్కరించడానికి ఓ అవగాహన కూడా వచ్చిందన్నారు. సందులు, గొందులు తిరిగి విలువైన భూములు కొట్టేయాల్సిన అగత్యం సత్యకుమార్కులేదని ఆయన ఆ వైపు వెళ్లకుండా ప్రజల బాగోగులపై దృష్టి మరల్చడమే అతని ప్రదాన దృ ష్టిఅన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీనాయకులు కమతం కాటమయ్య, కుమ్మర సాధికారిత రాష్ట్ర చైర్మన్ పోతలయ్య, జనసేన బెస్తశ్రీనివాసులు, అడ్డగిరిశ్యాం కుమార్: బీజేపీ నాయకులు అంబటిసతీశ్, జింకాచంద్ర, గుండాపుల్లయ్య,సాకేఓబుళేశు పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

**-టిడిపిలో చేరిన సంగాల వైసిపి నేతలు**
**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పరిటాల శ్రీరామ్.**



**ధర్మవరం మేజర్ న్యూస్** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. బుధవారం బత్తలపల్లి మండలం సంగాల పంచాయతీ సంగాల తాండ గ్రామానికి చెందిన 20 కుటుంబాలు పరిటాల శ్రీరామ్ సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ ను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. టిడిపిలో చేరిన వారిలో గోగుల నారాయణస్వామి, గోగుల శివయ్య, మంజుల పుల్లయ్య, షేక్ అల్లావుద్దీన్, మంజుల నరసింహులు, మంజుల లక్ష్మీనారాయణ తోపాటు మరికొందరు టిడిపిలో చేరారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, గోనుగుంట్ల అమర్నాథ్ చౌదరి, క్లస్టర్ సురేంద్ర నాయుడు,వెంకట్రాముడు, లక్ష్మీనారాయణ, వెంకటేశు , శంకర్, నవీన్, నరసింహుడు,బాబు, వెంకటరాముడు, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఉషశ్రీ చరణ్ నామినేషన్ దాఖలు

**-నియోజకవర్గం నుండి భారీగా తరలి రావాలని పిలుపు**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** వైయస్సార్సిపి పెనుకొండ నియోజకవర్గ అభ్యర్థి శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీ చరణ్ గురువారం నామినేషన్ దాఖలు చేయనున్నట్లు తెలిపారు. నియో జకవర్గంలోనే ఐదు మండలాల వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు జగనన్న అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి తమ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని తమను ఆశీర్వదించాలన్నారు. అలాగే ఉదయం ఎనిమిది గంటలకు పట్టణంలోని పురవీధుల్లో భారీ ర్యాలీ ఉంటుందని కావున నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు.

## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ దాఖలు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నరసింహులు బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఏపీ సిసి ఉపాధ్యక్షుడు కేటి శ్రీధర్ తో కలిసిప్రారంభించారు. అదేవిధంగా ముస్లిం పెద్దలతో కలసి నమాజు చదివారు. పాస్టర్ తో కలిసి ప్రార్థనలు చేశారు. అనంతరం వామపక్షాలైన సిపిఐ, సిపిఎంతో కలిసి ర్యాలీగా సబ్ కలెక్టర్ కార్యాలయం వద్దకు తరలి వెళ్లారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం బయటకు వచ్చి విలేకరుల సమావేశంలో నరసింహులు మాట్లాడుతూ మా అధ్యక్షురాలు షర్మిలారెడ్డి మా నాయకుడు రఘువరన్ రెడ్డి ఆదేశాల మేరకు పెనుగొండ నియోజకవర్గం లో రెండోసారి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయడం జరుగుతుందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో తెలుగుదేశం వైసిపి ప్రభుత్వాల పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు కేవలం స్వార్థ రాజకీయాలతో రాష్ట్రాన్ని నాశనం చేశారన్నారు. రాజకీయాల్లో కేవలం ధన ధ్యేయంగా రెండు పార్టీలు పనిచేయడంతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. పెనుగొండ నియోజకవర్గం లో కూడా అభివృద్ధి శూన్యమన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధి తప్ప ఈ పదేళ్ల కాలంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదన్నారు. మరోసారి ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపిస్తే తప్పక పెనుకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని,పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు విశ్వనాథరెడ్డి, వెంకట్రామిరెడ్డి, ప్రకాష్ రెడ్డి, బికే నాయక్, వెంకటేష్ లు, రమేష్, హరి, శ్రీనివాసులు, నిషార్, రామాంజనేయులు, గంగాధర్, సిపిఎం పార్టీ నాయకులు ఇంతియాజ్, హరి, పెద్దన్న, రాజగోపాల్, సిపిఐ నాయకులు బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీలో పలువురి చేరిక

**-పార్టీ కండువాతో ఆహ్వానించిన మాజీ మంత్రి పరిటాల సునీత..**



**రామగిరి మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం, రామగిరి మండలకేంద్రానికి చెందిన వైకాపా కార్యకర్తలైన కురువల్లపల్లి రామాంజనేయులు, రాచర్ల రామాంజనేయులు, ఎరికల రమేష్, వాలంటీర్ రాజేష్ తదితరులు స్థానిక పంచాయతీ టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో, వెంకటాపురం క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీతమ్మ సమక్షంలో టీడీపీలోకి చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ పరందామయాదవ , టి ఎన్ టి యు సి రాప్తాడు ప్రధాన కార్యదర్శి విశ్వనాథ్ టిడిపి నాయకులు గుర్రం శ్రీనివాసులు కార్మిక ఉపాధ్యక్షుడు నాగేష్ నాయుడు రామగిరి మండల టిడిపి ఉపాధ్యక్షుడు ఎస్ ఆంజనేయులు రైతు సంఘం అధ్యక్షులు పూజారి అక్కులప్ప సురేష్ క్రాంతి తదితరు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## నేడు నామినేషన్ వేయనున్న పరిటాల సునీత



**రామగిరి మేజర్ న్యూస్:** రాప్తాడు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పరిటాల సునీతమ్మ నేడు నామినేషన్ వేయనున్నట్లు మండల కన్వీనర్ సుధాకర్ టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ తెలుగు యువత అధ్యక్షుడు ఎల్ శ్రీధర్ నాయుడు తెలిపారు. వారు మాట్లాడుతూ మన ప్రియతమ నేత రాప్తాడులో ఉదయం 10 గంటలకు నామినేషన్ వేయనున్నారు కావున ఈ నామినేషన్ కార్యక్రమానికి మండలంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మరియు పరిటాల అభిమానులు యువత పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా తెలిపారు.

## ఇండియా కూటమి ద్వారానే ప్రజలకు న్యాయం

**- కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వత్థ నారాయణ**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ఇండియా కూటమి ద్వారానే ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రజా సమస్యలు పరిష్కారం అవుతాయని ఇండియా కూటమి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రంగన అశ్వర్త నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం రంగన అశ్వత్త నారాయణ ఆర్డిఓ కార్యాలయంలోని రిటర్నింగ్ ఆఫీసర్ వెంకట శివరామిరెడ్డికి ఎమ్మెల్యే పోటీ చేయబడే నామినేషన్ను అందజేశారు. అనంతరం మధు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థి అయిన రంగన్న అశ్వ ర్థ నారాయణను అధిక మెజార్టీతో గెలిపించాలని వారు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారంలో ఉన్నా కూడా రాష్ట్ర ప్రజల సమస్యలు ఏమాత్రం అమలు పరచకపోవడంతో అభివృద్ధి జరగలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిపిఎం నాయకులు జంగాలపల్లి పెద్దన్న, ప్రసాద్ పాల్గొన్నారు.

## వైభవంగా ఆది ఆంధ్రుడి దీపోత్సవం..

**-సజ్జగంట రంగనాథుడి మహెూత్సవం.. వేలాదిగా హాజరైన భక్తులు**



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని గుడిపల్లిలో వెలసిన శ్రీ సజ్జగంట రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగం బుధవారం ఆది ఆంధ్రుడి దీపోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. మేళతాళాలతో, కరతాళ ధ్వనులతో గోవింద గోవింద అనే నామస్మరణంతో ఆది ఆంధ్రుడి దీపంకు స్వాగతం లభించింది. వేద పండితుల వేద మంత్రాలతో, సూర్య భగవానుడి సమక్షంలో ఈ దీపోత్సవం అంగరంగ వైభవంగ జరిగింది. దీపోత్సవానికీ విచ్చేసిన భక్తులకు రంగనాథస్వామీ ఆలయ ధర్మకర్త రమాకాంత్ రెడ్డి, స్థానిక సర్పంచు గిరిజమ్మ నాగరాజ్ రావ్, కార్యనిర్వాహక అధికారి ఈశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం, తీర్థ ప్రసాదాలు అందించారు. వేలాది మంది భక్తాదులు హాజరు కావడంతో గుడపల్లి గ్రామం అంత జన సంతోషంతో కిటకిటలాడింది.

## సవితమ్మ నామినేషన్కు తరలిన జన సైనికులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గం లోని మోద గ్రామం నుంచి బుధవారం నాడు సవితమ్మ నామినేషన్ కు మోద గ్రామం నుంచి శివ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లిన జనసైనికులు. అనంతరం శివ మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ సవితమ్మని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పెనుగొండ కోటపై టిడిపి జెండా ఎగరవేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమంతు, విష్ణు కుమార్, చంద్రశేఖర్, రామాంజునప్ప, నరేష్, చంద్రశేఖర్, శివ శంకర్, భాస్కర్, నారాయణ స్వామి, మూర్తి, శ్రీరామ్, వీర మహిళ కావేరి శ్రీదేవి, జన సైనికులు, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు తరలి వెళ్లారు.

# 28న బెంగళూరులో కదిరి ఓటర్లతో బి.ఎస్ మక్బూల్ ఆత్మీయ సమావేశం



కదిరి, మేజర్ న్యూస్ : ఈనెల 28న బెంగ ళూరులోని ఎలక్ట్రా నిక్స్ సిటీ, దొడ్డతో గూరులోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వద్ద వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఐ.టీ వింగ్ తో పాటు కదిరి నియోజకవర్గం ఓటర్లతో ఏర్పా టు చేసిన ఆత్మీయ సమావేశానికి కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ముఖ్య అతిథిగా పాల్గొన నున్నారు. ఈ సందర్భం గా బుధ వారం పట్టణంలోని వారి పార్టీ కార్యా లయంలో ఆయన తోపాటు మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, హిందూపురం పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు వజ్ర భాస్కర్ రెడ్డి కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ తో పాటు క్యాలెండర్ ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తు న్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదిం చడానికి బెంగళూరులో నివసిస్తున్న తెలుగు వారందరూ ఈ కార్య క్రమానికి హాజరై వచ్చే నెల 13న ప్రతి ఒక్క రూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఓటు హక్కును వినియోగించుకోవాలని తెలిపారు. నియో జకవర్గంలో ఇండస్ట్రి యల్స్ ఏర్పాటు చేసి ఐటీ రంగాన్ని అభి వృద్ధి చేయడంతో పాటు సాఫ్ట్వేర్ ఉద్యోగస్తులు సైతం ఇక్కడే పని చేసుకు నేలా వసతులు కల్పిం చేందుకు కృషి చేస్తాం. రాష్ట్రంలో కదిరి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడానికి బెంగళూరులో నివాసమున్న తెలుగు వారందరూ సహకారం అందించాలని కోరుతున్నాను. ఈ కార్యక్రమంలో పట్టణ కౌన్సిలర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పదిమంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు

మడకశిర మెజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల బరిలో నిలువదలుచుకున్న అభ్యర్థులు ఆరో రోజు పదిమంది ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ పత్రాలను దాఖలు చేస్తున్నారని ఆర్వో గౌరీ శంకర్ పేర్కొన్నారు.ఇందులో టిడిపి తరఫున ఎమ్మెస్ రాజు నామినేషన్ దాఖలు చేసుకోగా మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామి,డాక్టర్ శ్రీనివాస్ మూర్తిలు బరిచారు. వైఎస్ ఆర్సిపి తరపున ఈరలక్క ప్ప, కాంగ్రెస్ తరపున సుధాకర్, బహుజన్ సమాజ్ పార్టీ తరపున ఇందివర్, సమజ్ వాది పార్టీ తరపున అంజనప్ప గారి కిష్టప్ప, స్వతంత్ర అభ్యర్థులుగా లక్ష్మీ నరసప్ప, జగన్నాథ్ ప్రసాద్, హళ్ళికెర ప్రియాంక,కడేమని రవీంద్ర,నరసింహ మూర్తిలు తమ నామినేషన్ దాఖలు చేసుకున్నారు.

# టిడిపి నాయకుడిని పరామర్శించిన సామకోటి ఆది



నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల కేంద్రానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ చెంద్రాయుడు గత కొద్ది రోజులుగా వారి ఆరోగ్యం సరిగా లేనందున అనం తపురం సవేరా ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స తీసుకొని ఇంటికి వచ్చి విశ్రాంతి తీసుకుం టున్నారు. విషయం తెలుసుకొని టిడిపి జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ వారింటికి చేరుకొని, ఆయనను పరామర్శిం చి మనోధైర్యం, భరోసా కల్పించారు. అనం తరం వారి కుటుంబ సభ్యులతో వారి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని వారికి మనోధైర్యం కల్పించి వారు త్వరగా కోలుకోవాలని ఆ భగవంతుని ప్రార్థిం చారు. ఈ కార్యక్ర మంలో తెలుగుదేశం పార్టీ బీసీ నాయకులు చెన్నప్ప తదితరులు పాల్గొన్నారు.

# కదిరి మున్సిపాలిటీ నిధులు డ్రా..?

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రాగానే రాజకీయ పార్టీలు ఎన్నికల పర్వంలో మునిగిపోయాయి. ఇదే అదునుగా భావిం చిన కదిరి మున్సిపాలి టీ లోని ఇంజనీరింగ్, అకౌంట్ సెక్షన్ అధికా రులు, కమిషనర్ ఎన్నికల ఖర్చు పేరుతో నిధులు డ్రా చేసినట్లు సమాచారం. చెక్ నెంబర్ 450372 తో డ్రా చేసినట్లు ఆరోపణలు వినిపిస్తు న్నాయి. గుట్టు చప్పుడు కాకుండా అధికారులతో కలిసి మునిసిపల్ నిధులను డ్రా చేయడంపై కౌన్సిలర్లు, ప్రజలు పెదవి విరుస్తున్నారు. కాగా ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి నేటి వరకు ఒక రూపాయి కూడా మున్సిపాలిటీ నుండి ఖర్చు చేయకపోగా.. నిధులు మాత్రం డ్రా చేయడం పై గుస గుసలు వినిపిస్తు న్నాయి. మున్సిపల్ కౌన్సిల్ సమావేశం లేని కారణం తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు, కౌన్సిలర్లు పట్టించుకోని కారణంగా డ్రా చేసుకు న్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.




# నేడు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్.మక్బూల్ అహ్మద్ నామినేషన్

**– వేలాది తరలివచ్చి జయప్రదం చేయండి – వైసీపీ మైనార్టీ నాయకులు ఆంజాద్ ఖాన్, సమీర్‌ఖాన్‌లు పిలుపు**

**కదిరి, మేజర్‌న్యూస్ :** కదిరి నియోజకవర్గ వైఎస్ఆర్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బి.ఎస్. మక్బూల్ అహ్మద్ నేడు (బుధవారం) నామి నేషన్ దాఖలు చేయనున్నారు. నామినేషన్ కార్యక్రమం ప్రారంభానికి ముందు కదిరి పట్టణంలోని మదనపల్లి రోడ్‌లోని నానా దర్గా ప్రాంతం నుంచి ఉదయం 9. 30 గంటలకు ర్యాలీ ప్రారంభమ వుతుందని కదిరి వైసీపీ మైనార్టీ నాయకులు ఆంజాద్ ఖాన్, సమీర్‌ఖాన్‌లు తెలిపారు. బి.ఎస్. మక్బూల్ అహ్మద్ నామినేషన్ కార్యక్రమా నికి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధు లు, ముస్లిం మైనార్టీలు, అన్ని వర్గాల ప్రజలు, అభిమానులతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, అనుబంధ సంఘాల నాయకులు వేలాది తరలివచ్చి విజయ వంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ విజయోత్సవ ర్యాలీ నానాదర్గా నుంచి ప్రారంభమైన గట్ల వద్దనున్న ఆర్డీఓ కార్యాలయం వరకు కొనసా గనుందని వారు పేర్కొన్నారు.

**మళ్లీని వైసీపీని గెలిపించి జగనన్న కానుక ఇద్దాం**

కదిరి నియోజకవర్గ గత రెండు పర్యాయాలు వైసీపీ గెలుపొం దిందని.. మూడోసారి వైసీపీకి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బి.ఎస్. మక్బూల్ అహ్మద్ అత్యధిక మెజార్టీ గెలిపించి జగన్మోహన్ రెడ్డికి కానుకగా ఇద్దా మని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ముఖ్య





వైఎస్ఆర్‌సీపీ మైనార్టీ నాయకులు ఆంజాద్‌ఖాన్, సమీర్‌ఖాన్

మంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. బి.ఎస్. మక్బూల్ ఎమ్మెల్యే అయితే కదిరి పట్టణంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తారని, ప్రజా సేవ చేయాలన్న ఏకైక లక్ష్యంతో ఉన్న నాయకుడు బి.ఎస్. మక్బూల్ అని నాయకులు కొనియాడారు. రాబోవు రోజులలో ముఖ్యమంత్రి ప్రకటించనున్న మేనిఫెస్టోతో మరింతగా ప్రజలకు వివరించడానికి ఉత్సాహంగా ప్రచారం చేస్తామని పేర్కొన్నారు. మక్బూల్ అహ్మద్ నామినేషన్ సందర్భంగా ప్రజలందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# రెండు సంవత్సరాల పాటు సత్యసాయి శత జయంతి ఉత్సవాలు

**– సత్య సాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్**

పుట్టపర్తి మేజర్ న్యూస్: సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు రెండు సంవత్సరాల పాటు నిర్వహిస్తామని సత్య సాయి ట్రస్ట్ ఆర్గనైజింగ్ ట్రస్టీ ఆర్జే రత్నాకర్ పేర్కొన్నారు. బుధవారం సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది నవంబర్ నుంచి రెండు సంవత్సరాలపాటు సత్యసాయిబాబా శతజయంతి వేడుకలను వైభవంగా నిర్వహిస్తామని, ప్రపంచంలోని అన్ని దేశాల లో కల భక్తులు శత జయంతి వేడుకలలో పాల్గొంటారన్నారు. వచ్చే ఏడాది నవంబర్ లో శత జయంతి వేడుకలకు ఈ ఏడాది నవంబర్ నుంచి అంకురార్పణ జరుగుతుందని, 2025, 2026 సంవత్సరా లలో వైభవంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. నేడు జరిగిన సత్యసాయి ఆరాధనకు పుట్టపర్తి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి నారాయణ సేవలో పాల్గొనడం జరిగిందన్నారు. శత జయంతి వేడుకలలో భాగంగా 100 సంవత్స రాలకు గాను 100 కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుం దన్నారు. కాన్ఫరెన్స్ లు, సంగీత విభావరిలు దేశవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ప్రశాం తి నిలయంలో





సైతం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుం దన్నారు.

**నారాయణ సేవలో వేల మందికి అన్న వస్త్ర ధానాలు...**

సత్య సాయి బాబా 13వ ఆరాధన వేడుకలను పురస్కరించుకొని సత్యసాయి హిల్ వ్యూ స్టేడియంలో నారాయణ సేవ జరిగింది. పుట్టపర్తి మండలం తో పాటు బుక్కపట్నం, కొత్తచెరువు మండలాల నుంచి వేలాది మంది భక్తులు నారాయణ సేవలో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 11 గంటలకు హిల్ వ్యూ స్టేడియంలో సత్య సాయి ట్రస్ట్ సభ్యులు రత్నాకర్, చక్రవర్తి, నాగానందా, నిమిష్ పాండే తదితరులు సత్యసాయి చిత్రపటానికి పూజలు నిర్వహించి నారాయణ సేవ ప్రారంభించారు. నారాయణ సేవకు వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులకు అన్న వస్త్రధానాలను అందజేశారు.

# టిడిపిలోకి జోరందుకున్న వలసలు..

**– ప్రజా ప్రభుత్వానికి పెరుగుతున్న మద్దతు– రాప్తాడు టీడీపీలోకి ఆగని వలసలు**

**– వైసీపీ నుంచి ప్రతి రోజు వందలాది మంది చేరికలు – పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గంలో వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి వలసలు ఆగడం లేదు. ప్రతి రోజు వందలాది మంది వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో వస్తున్నారు. తాజాగా వైసీపీ నుంచి టిడిపిలోకి 50కుటుంబాల వారు చేరారు. అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ ఎన్.ఆర్.కాలనీ, వైఎస్ఆర్ కాలనీలకు చెందిన 15కుటుంబాల వారు టీడీపీలో చేరారు. అలాగే ఆత్మకూరు మండలం సనప గ్రామా నికి చెందిన 15కుటుంబాల వైసీపీ నాయకులు టీడీపీ తీర్థం పుచ్చు కున్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో వీరికి పరిటాల సిద్ధార్థ కండవాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. మరోవైపు చెన్నేకొత్తపల్లి మండలం గంగినేపల్లి గ్రామానికి చెందిన వైకాపా నాయకులు భోగ కేశప్ప, కట్టుబడి వెంకటనారాయణ, హరి , మేడాపురం గ్రామానికి చెందిన ఆదినారాయణ రెడ్డి తదితరులు పరిటాల శ్రీరామ్ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ధర్మవరం టీడీపీ కార్యాలయంలో వీరందరికీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే రామగిరి మండల కేంద్రానికి చెందిన కురవాళ్లపల్లి రామాంజనేయులు. రాచర్ల రామాంజనేయులు. ఎరికల రమేష్, వాలంటీర్ రాజేష్, ఆత్మకూరు మండలం, ముట్టాల గ్రామానికి చెందిన వైకాపా నాయకులు గొల్ల జయదేవ్, గొల్ల ఆదెప్ప, కురుబ ఎర్రిస్వామి, గోపు ఆనంద్ రెడ్డి, కురుబ మహేష్, వడ్డే నాగరాజు తదితరులు పార్టీలో చేరారు. వీరికి మాజీ మంత్రి



పరిటాల సునీత కండవాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని.. అందుకే ఆ పార్టీలో ఎవరూ ఉండటం లేదని కామెంట్ చేశారు. పరిటాల సిద్ధార్థ ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్.ఆర్.కాలనీ, వైఎస్ఆర్ కాలనీలకు చెందిన అబ్దుల్లా, షరీఫ్, ఖాశిం, వన్నూర్, మైనుద్దీన్, బాషా, ఆటోబాషా, వలి, హుసేన్, బాషా, పెద్దన్న, మలరాయుడు, ప్రసాద్, భాస్కర్ సనప గ్రామానికి చెందిన తలారి పెన్నాపతి, తలారి రాము, తలారి బాలరాజు, తలారి గోవర్ధన్, తలారి రాము, తలారి రమేష్, మిద్ది గోపాల్, కొంగాని రామాంజి, కొంగాని రాజన్న, నరేష్, మదిగుబ్బ నాగరాజు, మిద్ది పెద్ద పెద్దన్న, ఎట్టి ఓబులపతి, ఎట్టి అంజి తదితరులు ఉన్నారు...

# వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి నామినేషన్ దాఖలు

## - ఆశించిన స్థాయిలో జనం లేక... ఆందోళనలో వైసీపీ శ్రేణులు..

**ధర్మవరం మేజర్ న్యూస్ :** ధర్మవరం వైసీపీ అసెంబ్లీ అభ్యర్థిగా కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బుధవారం నామినేషన్ దాఖలు చేశారు. అయితే నామినేషన్‌కు అనుకున్న స్థాయిలో జనం లేక అటు వైసీపీ శ్రేణులు, ఇటు అభిమానులు సైతం తీవ్ర నిరాశ నిస్పృహలు వ్యక్తం చేసే పరిస్థితి నెలకొంది. కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తిక్కస్వామి నగర్లోని శివాలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి ఉదయం 8-30గంటలకే ర్యాలీని ప్రారంభించారు. అయితే జనం అనుకున్నంత మేర రాకపోవడంతో శ్రేణులపై తమ అసహనాన్ని వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. 2019లో నామినేషన్కు వచ్చిన అభిమానులతో బేరీజు చేసుకుంటే ఈ ఏడాది ఎన్నికల నామినేషన్ కు జనం రాక భారీగా తగ్గిపోయినట్టు ఆ పార్టీ వర్గాలే బాహాటంగా వ్యక్తంచేస్తున్న పరిస్థితి ధర్మవరంలో నెలకొంది. ఉమ్మడి బీజేపీ అభ్యర్థి నామినేషన్‌కు జనంభారీ ఎత్తున తరలిరావడమే కాకుండా నామినేషన్ పూర్తి అయి బయటకు వచ్చినా కూడా జనం తాకిడి తగ్గలేదు. వైసీపీ అభ్యర్థి నామినేషన్ వేయడానికి ఆర్డీఓకార్యాలయంకు వెళ్లగానే వచ్చిన జనం పూర్తిగా పూర్తిగా లేకుండాపోవడంతో ఖాళీ రోడ్డు దర్శనమిచ్చింది. ఒక్కొక్కరికి రూ.500 డబ్బులిచ్చి పిలిపించుకున్న చివరి వరకు జనాలు ఎందుకు రావడం లేదంటూ ఆ ప్రజాప్రతినిధి శ్రేణులపై. రుస రుసలాడినట్టు సమాచారం. అసెంబ్లీ అభ్యర్థి గా నామినేషన్ వేయడానికి లోపలికి వెళ్ళగానే బయట ఉన్న జనమంత ఒక్కసారిగా వెళ్ళిపోవడం కూడా శ్రేణుల్లో ఆందోళన వ్యక్తం చేసే పరిస్థితి ఏర్పడింది.



# హిందూపురం అసెంబ్లీ వైసిపి అభ్యర్థి దీపిక నామినేషన్ దాఖలు

**హిందూపురం మేజర్ న్యూస్:** వైఎస్ఆర్సిపి అసెంబ్లీ అభ్యర్థి టి ఎన్ దీపిక బుధవారం నాడు స్థానిక ఎమ్మార్వో కార్యాలయంలో ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాన్నిఅందజేశారు. ఇందులో భాగంగా తొలుత సూగూరు ఆంజనేయ స్వామి దేవాలయం నుండి నియోజకవర్గ వ్యాప్తంగా విచ్చేసిన వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున వేలాది మంది అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున భారీ ర్యాలీ ప్రారంభించి వాల్మీకి సర్కిల్, గాంధీ సర్కిల్ మెయిన్ బజార్, ఎన్టీఆర్ సర్కిల్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా పెద్ద ఎత్తున జై జగన్ జై దీపికమ్మ నినాదాలతో హిందూపురం పట్టణం మారుమోగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 40 ఏళ్ళు గా హిందూపురం లో తెలుగుదేశం పార్టీ కి పంచుకోటగా ఇక్కడ ప్రజలు ఆదరిస్తున్నారని అయితే ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని త్వరలో జరిగే ఎన్నికల్లో పురం కంచు కోటని బద్దలు కొట్టి వైఎస్ఆర్సిపి జెండా ఎగర వేసేందుకు తాము సిద్ధ మని, వైసిపి పార్టీ కార్యకర్తలు జన సముద్రంలా ఇంత పెద్ద ఎత్తున నాకు సంఘీభావంగా ఇక్కడకు చేరుకొని అభిమానం చూపినందుకు చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమానికి చిలమత్తూరు లేపాక్షి హిందూపురం మండలాల నుండి అదేవిధంగా హిందూపురం పట్టణం మున్సిపల్ పరిధిలో ప్రతి వార్డు నుండి వేల సంఖ్యలో పాల్గొని వివిధ నృత్య విన్యాసాలతో పార్టీపై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్య క్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డి, మాజీ సమన్వయకర్త కొండూరు వెనుగోపాల్ రెడ్డి, చౌలూరుమధుమతి, కన్వీనర్లు , కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనడం జరిగింది.



# టిప్పర్ నడుపుకుంటూ వెళ్లి నామినేషన్

- విన్నూతంగా శింగనమల వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి వీరాంజినేయులు నామినేషన్
- నామినేషన్ వేయించిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి
- వేలాదిగా తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



**శింగనమల మేజర్ న్యూస్ :** శింగనమల నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎం. వీరాంజనేయులు అట్టహాసంగా నామినేషన్ దాఖలు చేశారు. తొలుత ఉదయం వీరాంజినేయులు శింగనమల మండలం శివపురం పెద్దమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి టిప్పర్ డ్రైవ్ చేస్తూ వేలాదిమందితో ర్యాలీగా బయలు దేరారు. వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, గజమాలతో స్వాగతం పలికారు. తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి సమక్షంలో వీరాంజనేయులు ఎన్నికల అధికారి వెన్నుల శ్రీనుకి నామినేషన్ పత్రాలు అందజేశారు.ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఒక సామాన్యుడికి టిక్కెట్ ఇవ్వడం సంతోషమన్నారు. 2019లో నామినేషన్ వేసిన సమయంలో శింగనమల చెరువు నీరు లేక ఎండిపోయిన విషయం గుర్తు చేశారు. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం వచ్చాక శింగనమల చెరువును లోకలైజేషన్ చేశామని, నియోజకవర్గంలో గత పాలనలో చేయలేని అభివృద్ధిని చేసి చూపించామన్నారు. ఇంటింటికి సంక్షేమ పథకాలు అందిస్తూ ప్రతి పేదవారి గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తమ్ముడు వీరాంజనేయులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న దీవెనలతో తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వడం, ఈ స్థాయికి తీసుకొచ్చిన ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతికి ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివరెడ్డికి జీవితాంతం రుణపడి ఉంటానని తెలియజేశారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికలకు ప్రజలంతా సహకరించండి

## - జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : పెద్దపప్పూరు మండలం చిన్నయక్కలూరు, దేవునుప్పలపాడు గ్రామాలలో పర్యటించి ప్రజలతో ఎస్పీ సమావేశం నిర్వహించారు. దేవునుప్పలపాడులో కేంద్ర సాయుధ బలగాలతో నిర్వహించిన ఫ్లాగ్ మార్చ్ లో పాల్గొని ప్రజల్లో జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. స్వేచ్ఛగా ఓటు వేయండి... ప్రశాంత వాతావరణం కల్పిస్తామన్నారు. అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని... కేసుల్లో ఇరుక్కుపోయి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచనలు చేశారు. ఒక్కసారి కేసుల్లో ఇరుక్కుపోవడం వల్ల మీ జీవితాలే కాకుండా మీ పిల్లలపై ప్రభావం చూపుతుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ప్రశాంత ఎన్నికలకు మరియు అక్రమాలకు తావులేని పారదర్శక ఎన్నికలకు అందరూ సహకరించాలని ఎస్పీ కోరారు. జిల్లా ఎస్పీతో పాటు తాడిపత్రి డీఎస్పీ సీఎం గంగయ్య వెళ్లారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ నామినేషన్



ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఉరవకొండ నియోజకవర్గ తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ తన నామినేషన్ దాఖలు చేశారు. బుధవారం పయ్యావుల కేశవ్ పార్టీ నాయకులు రేగాటి నాగరాజు, వేల్పుల శ్రీనివాసులు, లీగల్ అడ్వైజర్ తదితరులతో కలిసి తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ కు సమర్పించారు. నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. కేశవ్ నామినేషన్ సందర్భంగా ఉదయం తొమ్మిది గంటలకే తెదేపా, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడంతో పట్టణం జనసంద్రంగా మారింది. వేలాదిమంది పార్టీ శ్రేణులతో రహదారులు కిక్కిరిసిపోయాయి. తొలుత నామినేషన్ దాఖలు చేయడానికి రిటర్నింగ్ కార్యాలయం వద్దకు చేరుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ కు పార్టీ జెండాలు ఊపుతూ పార్టీ శ్రేణులు కేరింతలు కొట్టారు. జై తెలుగుదేశం, జై జై పయ్యావుల అన్న నినాదంతో కదం తొక్కారు. నామినేషన్ దాఖలు అనంతరం కేశవ్ భారీగా తరలివచ్చిన జన సందోహానికి అభివాదం చేయడంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు విజయం మనదే అన్న సంకేతాన్ని సూచిస్తూ పార్టీ జెండాలు ఎగరవేస్తూ జై కొట్టారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో నుంచి తెదేపా, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# నామినేషన్‌కు తరలిన అక్కంపల్లి వైసీపీ నాయకులు..

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : రాప్తాడు నియోజకవర్గ వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి అనంతపురము రూరల్ మండలం అక్కంపల్లి పంచాయితీ నుండి సర్పంచ్ పుష్పవతి భర్త లింగమయ్య, ఎంపీటీసీ సంజీవరాయుడు ఆధ్వర్యంలో వందలాది మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం తరలివెళ్లారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే

# రైతులకు రూ. 2 లక్షల వరకు రుణమాఫీ

**-ఇంటింటా ఎన్నికల ప్రచారంలో వై. మధుసూదన్ రెడ్డి**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి వై .మసూదన్ రెడ్డి బెలుగుప్పలో ఇంటింటి ఎన్నికలు ప్రచారం నిర్వహించారు. ముందుగా మారెమ్మ దేవాలయంలో పూజలు నిర్వహించి అనంతరం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో 10 సంవత్సరాల ప్రత్యేక హెూదా ఇస్తామని చెప్పిన పార్టీలు సాధ్యం కాదని చెబుతున్నాయని టిడిపి వైఎస్ఆర్సిపి నాయకులు చెప్పిన హామీలను నెరవేర్చలేదని రైతులని పట్టించుకోవడం లేదని కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడితో నిలిచిపోయాయో ఆ కార్యక్రమాలన్నీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే నెరవేరుస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ మొదటి సంవత్సరం కేంద్రం ద్వారా 30 లక్షలు రాష్ట్రం ద్వారా 2.25 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రైతు పెట్టబడి మీద 50% లాభంతో మద్దతు ధర కల్పిస్తామని ఉపాధి కూలీకి రోజుకి 400 రూపాయలు వేతనం ఇస్తామని వృద్ధులకు వితంతులకు 4000 పెన్షన్ వికలాంగుల 6000 పెన్షను, ఉచిత విద్య కేజీ నుండి పీజీ వరకు ఇల్లు లేని వారికి5 లక్షలతో ఇల్లు, ప్రత్యేక హెూదా 10 సంవత్సరాలు గ్యారెంటీ, అనే 9 హామీలను నెరవేరుస్తామని తెలిపారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలు నుంచే అపూర్వ స్పందన వస్తుందని కావున కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న మధుసూదన్ రెడ్డికి ఓటు వేసి గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బాబు సాబ్, జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శి రమేష్, ఉరవకొండ మైనార్టీ షోయబ్, మాజీ ఎంపిటిసి రామన్న, గౌట్టుకూరు ఎంపిటిసి యోగానంద రెడ్డి, ఖాదర్ షాప్ వ్యాసాపురం మహా రాజా, కౌకుంట్ల శ్రీనివాసులు, రాకెట్ల ఎర్రిసామి, చేకులకుర్కి జీర్ల చంద్రశేఖర్, సి చంద్రశేఖర్ , ఆముద్యాల నరసింహులు, వెంకటేశులు, మోహన్, హరి ఉరవకొండ మహేష్, రాంపల్లి చిన్నారెడ్డి శివలింగ రామాంజనేయులు తదితరులు పాల్గోన్నారు.

# టిడిపి నుంచి వైఎస్ఆర్సిపిలో 5 మంది చేరిక

**బెలుగుప్ప, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు ఐదు మంది నరసాపురం విజయ సంకల్ప యాత్రకు వచ్చిన యువనేత ప్రణయ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వైఎస్ఆర్సిపి పార్టీలో చేరడం జరిగింది చేరిన వారికి ప్రణయ్ రెడ్డి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం చేరిన వారుమాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ చేస్తున్న అభివృద్ధిని సంక్షేమం చూసి పార్టీలోకి చేరడం జరిగిందని తెలిపారు తగ్గుపర్తి వైస్ ఎంపీపీ పుష్పవతి భర్త రాజగోపాల్, నరేంద్ర , వీరి ద్వారా పార్టీలోకి ఎం విజయ్, ఎర్రిస్వామి, సతీష్, శ్రీకాంత్, శ్రీనివాసులు, ఉన్నారు.



# జగన్‌ను అన్ని వర్గాలు కలిసి ఇంటికి సాగనంపాలి

**-తెదేపా, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి**
**-అశేష జనవాహిని నుద్దేశించి ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్**





**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ నామినేషన్ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి తెదేపా, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలి రావడంతో పట్టణమంతా జన సంద్రాన్ని తలపించింది. విశేషంగా తరలివచ్చిన పార్టీ శ్రేణులు తెదేపా, బిజెపి, జనసేన జెండాలతో కదం తొక్కారు. భారీగా తరలివచ్చిన జన సందోహం నడుమ రహదారులన్నీ కిక్కిరిసిపోయాయి. బుధవారం ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవ్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. అనంతరం రిటర్నింగ్ కార్యాలయం నుంచి గడియార స్తంభం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. కవిత హెూటల్ సర్కిల్ వద్ద విశేష జన వాహిని ఉద్దేశించి కేశవ్ ప్రసంగించారు. మూడు దశాబ్దాలుగా నా వెనుక ఉండి తనను అనుక్షణం ప్రోత్సహిస్తూ ముందుకు నడిపించిన తెదేపా నాయకులు, కార్యకర్తలకు, రాక్షస పాలన నుంచి ఈ రాష్ట్రానికి విముక్తి కల్పించేందుకు మనతో చేతులు కలిపిన బిజెపి, జనసేన కార్యకర్తలకు ధన్యవాదములు తెలిపారు. ఒక్క అవకాశం పేరుతో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం మోసాన్ని మనందరం ఐదేళ్లు భరించామని, మరోసారి మీకు మంచి జరిగితేనే ఓటెయ్యండి అంటూ ఈ ప్రభుత్వ పెద్దలు మన ముందుకు వస్తున్నారని, మంచి జరిగితేనే ఓటెయ్యండి అని అడుగుతున్నారు, నిజంగానే మీకు మంచి జరిగిందా అని కేశవ్ ప్రశ్నించారు. వర్షాభావంతో పంట పొలాలు ఎండిపోతున్నా కనీసం ఒక్క తడికైనా నీరు ఇవ్వండి అని రైతులు ఈ ప్రభుత్వాన్ని అడిగితే నీరు ఇవ్వని ప్రభుత్వాన్ని ఈ నియోజకవర్గ వైసీపీ నాయకులను మనందరం ఇంటికి పంపాల్సిన అవసరం వచ్చిందని, వారు వెళ్లడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. హంద్రీనీవా కాలువలు వెడల్పు చేస్తామని చేయలేదు అందుకే వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపుదాం అన్నారు. జి బి సి రైతుల నోట్లో మట్టి కొట్టి రూ.300కోట్ల నష్టాలు ఊబిలోకి రైతులను నెట్టారని, జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపేందుకు రైతులు సిద్ధంగా ఉన్నారని గుర్తు చేశారు. గత తెదేపా పాలనలో రూ 860 కోట్లతో బిందు సేద్యం ప్రాజెక్టును తీసుకొస్తే పథకాన్ని దుర్మార్గంగా ఆపేశారని, వీరి ధన దాహానికి 36వ ప్యాకేజీ ఆగిపోయిందని మండిపడ్డారు. కుల మతాలకు అతీతంగా పాలన సాగించామన్న వైకాపా ప్రభుత్వం అన్ని కులాలను మోసం చేశారని విమర్శించారు. గత ప్రభుత్వం అమలు చేసిన 27 దళిత పథకాలను రద్దు చేశారని, బీసీలకు చెందిన 30 పథకాలను ఆపేశారని తెలిపారు. మైనార్టీలకు కనీసం ఉపాధి లేకుండా చేశారని, దుల్హన్ పథకాన్ని రద్దుచేసి, షాదీ ఖానా నిర్మాణాలను ఆపేసి మైనార్టీలను పూర్తిగా వంచన చేశారని పేర్కొన్నారు. చేనేత కుటుంబాలను సైతం ఆదుకున్న పాపాన పోలేదని, ఉద్యోగాల భర్తీ చేస్తామని, ప్రతి జనవరి జాబ్ క్యాలెండర్ హామీని మరిచి నిరుద్యోగ యువతను ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లే విధంగా దుర్మార్గపు పాలనకు తెరతీసారని తెలిపారు. ఏ మతాన్ని, ఏ కులాన్ని వదిలిపెట్టకుండా సంపూర్ణంగా అన్ని కులాలను, అన్ని మతాలను మోసం చేశారని, అందుకే అన్ని మతాలు, అన్ని కులాలు వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి పంపడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే తెదేపా, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని పయ్యావుల కేశవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెదేపా, బిజెపి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సవితమ్మకు మద్దతుగా నిలిచిన జనసైనికులు



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** పెనుకొండ పట్టణంలోని బుధవారం నాడు సవితమ్మ నామినేషన్ సందర్భంగా జనసైనికులు జనసేన పెనుగొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ఈడిగ కుమార్ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి సవితమ్మ కి సంఘీభావం తెలిపి అనంతరం ఆమె వెంట పెనుగొండ పురవీధుల్లో పవన్ కళ్యాణ్ జిందాబాద్ చంద్రబాబు జిందాబాద్ సవితమ్మ జిందాబాద్ అంటూ కేరింతలు వేస్తూ సవితమ్మ వెంట నడిచారు. అనంతరం జనసైనికులు మాట్లాడుతూ సైకో జగన్ ప్రభుత్వం గద్దె దించడానికి కేవలం 19 రోజులు మాత్రమే ఉందని జగన్ ప్రభుత్వంలో బటన్ నొక్కడం తప్ప అభివృద్ధి ఏమి జరగలేదని జనసైనికులు విమర్శించారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ మండల కన్వీనర్ మహేష్, సోమందేపల్లి మండల కన్వీనర్ జఫి ఉల్లా, నియోజకవర్గ నాయకులు బంగారు వీర మహిళలు జనసైనికులు అందరూ పాల్గొన్నారు.

### ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ

# నామినేషన్‌కు తరలిన టిడిపి శ్రేణులు



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని పలు గ్రామాల నుండి వేలాదిమంది టీడీపీ జనసేన బిజెపి ఉమ్మడి కూటమైన ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ నామినేషన్ కార్యక్రమానికి మండల వ్యాప్తంగా వేలాదిమంది అభిమానులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున వాహనాలలో బయలుదేరి పెనుగొండకు వెళ్లారు అక్కడ పట్టణంలో ర్యాలీ రామభద్రాలయంలో ప్రత్యేక పూజలు దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు అనంతరం ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ వేయడం జరిగింది. ఆ కార్యక్రమానికి వేలాదిమంది హాజరు కావడంతో పసుపు జెండాలతో ఊరేగింపులతో పట్టణ పురవీధులన్నీ పసుపు మయంగా మారింది జన సందోహంతో రానుపోను వాహనాలకు అంతరాయం వ్యాపార సముదాయాలు వద్ద జనం కిక్కిరిసి పోయారు మండుటెండను కూడా లెక్కచేయకుండా నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని తమకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరగంటి చంద్ర, డిబి ఆంజనేయులు, సిద్ధ లింగప్ప, వడ్డే సూరి, బోర్ గోపాల్, వెంకట రాముడు, వెంకటేష్, క్రిష్టప్ప, ప్రభాకర్, మైలారి, వెంకటరమణ, అనసూయమ్మ, రత్నమ్మ, సూరి, తదితరులు వేలాదిమంది ఉన్నారు.

## బెలుగుప్పలో ఎన్నికల బాగస్వామ్యంపై ర్యాలీ

**-పాల్గొన్న అధికారులు**



**బెలుగుప్ప న్యూస్:** జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు రిటర్నింగ్ ఆఫీసర్ ఆదేశాల మేరకు బుధవారం ఎంపిడిఓ కార్యాలయం నుండి “ క్రమ బద్ధమైన ఓటర్ల విద్య మరియు ఎన్నికల భాగస్వామ్యం ‘ కార్యక్రమంపై ఎన్టీఆర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో ప్రజలకు ఎన్నికల మీద అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలోఎంపిడివో సుబ్బ రాజు, రామ్ మోహన్, ఈ ఓ ఆర్ డి మాధవ రెడ్డి, ఎంఈఓ మల్లా రెడ్డి, అసిస్టెంట్ ఇంజనీర్ ( హౌసింగ్) శివా రెడ్డి, పంచాయతి కార్యదర్శులు శ్రీరాముల, రవి కుమార్, గోపాల్, అశోక్, పాండు, శోభన్ బాబు, ఉమా శంకర్, వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్స్ మరియు డిజిటల్ అసిస్టెంట్స్, సిబ్బంది, అంగన్వాడీ డీఆర్డీఏ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగినది.

## నేడు మాదిగ సంఘాల
# ఐక్య కూటమి సమావేశం

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి మద్దతుగా నేడు నగరంలోని పెన్షనర్ భవన్‌లో ఉదయం 10:30 నిముషాలకు మాదిగ సంఘాల ఐక్య కూటమి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లాల అధ్యక్షులు అక్కులప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు ఆర్‌జె ప్రకాష్ మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పేరుపోగు వెంకటేశ్వరరావు, జై మాదిగ సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు కొదుమల బెంజిమన్, మాదిగ దండరో రాష్ట్ర అధ్యక్షులు కొన్నెకంటి రమేష్, నవ్యంధ్ర చర్మకారుల సంఘం అధ్యక్షులు సుబ్బారావులు ముఖ్య అతిథులుగా హాజరౌతారని తెలిపారు. ఎస్సీ వర్గీకరణ హామీ అమలుకు హామీ ఇచ్చిన ఎన్డీఏ (బీజెపీ, టిడిపి, జనసేన) కూటమికి మాదిగలు మద్దతు ఇచ్చి ఓట్లు వేసి గెలిపించాలని రాష్ట్ర నాయకులు పిలుపునిస్తారని అక్కులప్ప తెలిపారు. ఈ సమావేశానికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## దగ్గుపాటి ప్రసాద్, అంబికా లక్ష్మీనారాయణ నామినేషన్ విజయవంతం...

**– కృతజ్ఞతలు తెలిపిన జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి**



అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : అనంతపురం అర్బన్ నియోజకవర్గం జనసేన టిడిపి బిజెపి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న దగ్గుపాటి వెంకట ప్రసాద్, పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరామిరెడ్డి పేర్కొన్నారు. అశేష జనావాహినిగా జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు తరలిరావడం కూటమి విజయానికి నాంది పలికినట్టుగా ఉందన్నారు. జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ప్రజా ప్రభుత్వ స్థాపనకు కృషి చేస్తామని జయరామిరెడ్డి పేర్కొన్నారు.

## వెంకట శివుడు యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపిన దండు శ్రీనివాసులు

శింగనమల మేజర్ న్యూస్ : అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులుగా నియమితులైన వెంకట శివుడు యాదవ్‌ను బుధవారం నగరంలోని మాసి నేని గ్రాండ్‌లో తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు, అనంతపురం పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు కలసి పుష్పగుచ్చాలు అందచేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో దాసరి గంగాధర్ మాజీ ఎంపీటీసీ కుళ్ళాయప్ప బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి ఆదినారాయణ,టియన్‌యస్‌యఫ్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి బండి పరుశురాం, బిసి సెల్ పార్లమెంటు అధికార ప్రతినిధి బండి పరుశురాం,శింగనమలనియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు బెస్త నారాయణస్వామి, ప్రసాద్ నాయక్ అకులేడు మల్లిఖార్జున, దాసరి వెంకటరమణ, తెలుగు యువత శింగనమల మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్,తలారి తిప్పన్న, మైనారిటీ పార్లమెంట్ కార్యనిర్వహకార్యదర్శి మహ్మద్ గౌస్, దండు ప్రకాష్, జంఘంశెట్టినవీన్, రంగస్వామి, పుల్లయ్య, టిటిడిపి చాంపియన్ ముని,శివ,రాజశేఖర్ నాయక్, పాల్గొన్నారు.



# గిరిజన యువతను రాజకీయంగా ప్రోత్సహిస్తాం..

**– గ్రామాలలో జోరుగా టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ప్రచారం**



**తనకల్లు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గేమే నాయక్ తాండ పంచాయతీలోని అద్దానంపల్లి, కమ తంపల్లి, బుడ్డయ్య కోట, తులసేనాయక్ తండ, రతినే నాయక్ తండ, గేమే నాయక్ తండ, వేపులపల్లి తాండ, నల్లమోలపల్లి, మొగిలి చెట్ల తాండ, రామప్పకుంట తండా గ్రామాలలో బుధ వారం కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ జోరుగా ఎన్ని కల ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళుతూ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని కందికుంట అభ్యర్థిం చారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ అభ్యర్థి కంది కుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం గిరిజను లను మోసం చేసిందని వారిలో కూడా మోస పోయామన్న భావన ఉందన్నారు. గిరిజన యువతలో పెద్ద ఎత్తు న మార్పు వచ్చిందని వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపడా నికి సిద్ధంగా ఉన్నారని టిడిపి పార్టీ గిరిజన యువతను రాజకీ యంగా ప్రోత్సహిస్తా మన్నారు. ఎన్నికల్లో టిడిపి పార్టీని ఆదరిం చాలని విజ్ఞప్తి చేశారు. జగన్ గిరిజనులకు మోసం చేస్తే టిడిపి ఆదరించిందని గుర్తు చేశారు. జగన్ పాల నలో తండాలో నెలకొ న్న సమస్యలు పరిష్క రించలేదని, తాండ వాసులు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొం టున్నారని తెలిపారు. టిడిపితోనే గిరిజనుల అభివృద్ధి సాధ్యమని అధికారం చేపట్టిన తర్వాత తాండాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించి అభివృద్ధి చేస్తా మన్నారు. 500 జనాభా ఉన్న తండా లను గ్రామపం చాయతీలుగా తీర్చి దిద్ది కదిరి నియో జవర్గంలో పైలట్ ప్రాజెక్టు కింద ఎడాదిలో తాండాలో నెలకొన్న సమస్యల న్నింటిని పరిష్కరిస్తామన్నారు. గ్రామ పంచాయితీలో పారిశుద్ధ్యం పడకేసిందని ఎస్సీ, ఎస్టీల సమస్యలు పరిష్కరించే బాధ్యత టిడిపి దేనని కందికుంట వెంకట ప్రసాద్ తెలి పారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, రాజారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సర్పంచ్ కాంతమ్మ, ఉత్తన్న నాయక్, శ్రీరాములు నాయక్, హరి నాయక్, బాలాజీ నాయక్, నాగభూషణ్ నాయక్, బ్రహ్మానంద రెడ్డి నాగేంద్ర ప్రసాద్ కావిడి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపిటిసి, రమణయ్య, మాధవరెడ్డి, సోంపాలెం నాగభూ షణ, బుగిడే చంద్ర, గోవిందు, ఉస్తినిపల్లి హరి, అరటికాయలు రవి, పనికర్ రెడ్డి, వెంకటరమణ, టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి పనులను పరిశీలించిన ఎంపీడీవో



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి మండలం లోని మొటుకుపల్లి గ్రామ పంచాయతీ నందు కూలీలు చేస్తున్న ఉపాధి హామీ పను లను మండల అభి వృద్ధి అధికారి అంజినప్ప ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఉపాధి హామీ ఉపాది హామీ కూలీలతో ఆయన మాట్లాడుతూ కదిరి మండలాల్లోని ప్రతి గ్రామ పంచాయ తిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం అయ్యాయి. కావున గ్రామస్థులు అందరూ వెంటనే ఉపాధి పను లకు వెళ్ళాలని కోరారు. ఉపాధి హామీ వేతనం కూడా ప్రస్తు తం రూ.300 కి పెంచడమైనదని, ఒక రోజుకు కూలీ రూ.300లు ప్రతి ఒక్కరూ పొందవచ్చని తెలిపారు. మండలంలోని 14 గ్రామ పంచాయ తీలలో హౌసింగ్ మంజూరు అయిన కుటుంబాలకు గరిష్టంగా 90 రోజుల వరకు ఉపాధి హామి ద్వారా లబ్ధి పొంద వచ్చని తెలిపారు. కూలీలు ఇంకా ఎవరైనా పనికి వెళ్ళనట్లయితే వెంటనే క్షేత్ర సాహాయకుని వద్ద పని కోసం నమోదు చేయించుకోవాలని తెలిపారు. మోటుకు పల్లి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పెరిగిన వేతనంతో పని చేసుకొని, వేతన రోజులను పూర్తిగా వినియోగించు కోవాలని, తద్వారా వలసల నివారణ సాధ్యం అవుతుందనీ తెలిపారు. ఆయన వెంట ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నామినేషన్ కార్య క్రమానికి భారీగా తరలిన వైకాపా శ్రేణులు

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజ కవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వైఎస్ఆర్సిపి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నామినేషన్ కార్య క్రమానికి బుధవారం మండలం లోని అన్ని గ్రామాలలో భారీగా వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమా నులు తరలి వెళ్లారు. నూతన ఉత్సాహంతో కార్యకర్తల్లో గత కొన్ని నెలలుగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పర్యటించి ప్రచారాలు నిర్వహించడంతో ఏపీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు కృషి చేయా లని ఇచ్చిన పిలుపు మేరకు.. వైకాపా శ్రేణులు భారీ స్థాయిలో పుట్టపర్తికి చేరుకొని నామినేషన్ కార్య క్రమంలో పాల్గొన్నారు. నామినేషన్ పర్వంలో అధిక సంఖ్యలో పాల్గొ నడంతో వైకాపా పుట్టపర్తి నియోజకవర్గం పై మళ్లీ వైసీపీ జెండా రెపరెప లాడడం ఖాయమని పలువురు నాయకులు పేర్కొన్నారు.

## టిడిపిలో చేరిన మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు



కదిరి, మేజర్ న్యూస్ : గాండ్లపెంట మండలం మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్ వి సికిందర్ బుధవారం వైఎస్ఆర్సీపీని వీడి కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సమక్షం లో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన ఆయనకు ఎమ్మెల్యే బట్టి కందికుంట పసుపు కండువా వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో గాండ్లపెంట మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు

## టిడిపిలో చేరిన తవలంమర్రి వైసిపి నాయకుడు

**– ఆహ్వానించిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**

కదిరి, మేజర్ న్యూస్ : నల్లచెరువు మండ లం తవలంమర్రి కి చెందిన వైసిపి నాయకుడు వెంకట రమణ బుధవారం కదిరి పట్టణంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకట ప్రసాద్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకు న్నారు. కాగా 2021 లో తవలం మ్మరి వైఎస్ ఆర్సిపి సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసిన టి.వెంకటరమణ పోటీ చేయడం జరిగింది. అయనకు ఎంఎల్ఏ అభ్యర్థి కంది కుంట కండువా కప్పి సాధా రంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాజశేఖర్, రాజారెడ్డి సర్పంచ్ నాగరాజు,శివయ్య ,నరసింహులు ఈశ్వర్ రెడ్డి తో పాటు మండల నాయకులు పాల్గొ న్నారు.





## ఆరో రోజు 9మంది నామ పత్రాలు దాఖలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ఉరవకొండ నియోజకవర్గ శాసనసభ స్థానానికి బుధవారం 9మంది తమ నామినేషన్లను దాఖలు చేశారు. తెదేపా అభ్యర్థి పయ్యావుల కేశవ్ పార్టీ నాయకులు రేగాటి నాగరాజు, వేల్పుల శ్రీనివాసులు, మరి కొంతమందితో కలిసి తన నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ కు సమర్పించారు. వేరువేరుగా రెండు సెట్ల నామినేషన్లు పయ్యావుల కేశవ్ దాఖలు చేశారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ సోదరులు పయ్యావుల శ్రీనివాసులు రాకెట్ల శివ, మరి కొంతమంది తో కలిసి తన నామ పత్రాలను రిటర్నింగ్ అధికారికి కేతన్ గార్గ్ కు అందజేశారు. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా వై విశ్వేశ్వర్ రెడ్డి తరపున తన నామినేషన్ పత్రాలను లీగల్ అడ్వైజర్ ఉమాపతి రిటర్నింగ్ అధికారికి అందజేశారు. యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా వై. ప్రణయ్ కుమార్ రెడ్డి నామినేషన్ పత్రాలను ఆయన తరపున పార్టీ నాయకులు రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. భారత్ చైతన్య యువజన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బెస్త పవన్, జై భారత్ నేషనల్ పార్టీ అభ్యర్థి యార్రన్నగారి రామాంజనేయులు, స్వతంత్ర అభ్యర్థులుగా మొలక బాల రామాంజనేయులు, వి. చంద్రశేఖర్ రెడ్డి తమ నామ పత్రాలను రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ కు అందజేశారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎల్లారెడ్డి గారి మధుసూదన్ రెడ్డి నామ పత్రాలను ఆయన తరపున పార్టీ నాయకులు రిటర్నింగ్ అధికారి కేతన్ గార్గ్ కు సమర్పించారు.

## అత్యంత వైభవంగా శ్రీ చిక్కణేశ్వర స్వామి రథోత్సవం

### శివనామ స్మరణతో మారు మ్రోగిన కనేకల్లు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం ఆర్టీసీ బస్టాండ్ దగ్గర వెలిసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి దేవాలయము నందు బుధవారం నిర్వహించిన రథోత్సవం అంగరంగ వైభవంగా అశేష జనవాహిని మధ్య రథోత్సవం నిర్వహించారు. ముందుగా ఉదయాన్నే రథోత్సవానికి పూజలు నిర్వహించి బలిహారం సమర్పించి ఉత్సవ విగ్రహాన్ని రథంపై అమర్చి మడుగు తేరు లాగారు. సాయంత్రం ఐదు గంటలకు అశేష జనవాహిని మధ్య శివనామ స్మరణతో ఓం నమశ్శివాయ అంటూ దేవాలయం నుండి ఆసుపత్రి సర్కిల్ వరకు మరియు బస్టాండ్ సర్కిల్ వరకు రథోత్సవాన్ని నిర్వహించారు. కలియుగ ప్రత్యక్ష దైవముగా పేరుగాంచిన శ్రీ చిక్కనేశ్వర స్వామి కోరిన వారికి కొంగుబంగారమై కోరి నా కోరికల తీర్చే కోదండ రాముడిగా ఇక్కడి ప్రజలు స్మరించుకుంటారు. కనేకల్ శ్రీ చిక్కనేశ్వర వడియారు చెరువు ఆ చిక్కనేశ్వర స్వామి దయవలనే చెరువు కట్ట నిర్మాణం జరిగింది. ఈ చెరువు వలన వేలాది ఎకరాల్లో పంటలు సాగు చేసుకుని కనేకల్ ప్రజలు సుఖశాంతులతో వర్ధిల్లుతున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా బాణాసంచా పేలుస్తూ రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవానికి పలువురు రాజకీయ నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## ఘనంగా భజరంగీ హనుమాన్ విగ్రహ ప్రతిష్ట



**రాయదుర్గం మేజర్ న్యూస్ :** రాయదుర్గంలోని పాత బస్టాండ్ ఎదురుగా ఎన్నో ఏళ్లుగా పట్టణ ప్రజలు ఎదురుచూస్తున్న బజరంగీ హనుమాన్ విగ్రహాన్ని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థాపించడమైనది. ఈ విగ్రహాన్ని ప్రత్యేకంగా ఆళ్లగడ్డ నుండి తీసుకురావడం జరిగింది. మంగళవారం రోజు రాత్రి విశ్వక్సేన హెూమం కలశ స్థాపన జలభిషేకం సయనోత్సవం లాంటి కార్యక్రమాలు జరిగాయి. బుధవారం ఉదయం స్వామివారి విగ్రహ స్థాపన, పంచామృత అభిషేకం, హెూమం మరియు పూర్ణాహుతి తదితర ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఈ సందర్భంగా బజరంగీ హనుమాన్ సర్కిల్ నందు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సహకరించిన ప్రతి ఒక్క దాతకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. అలాగే ఈ విగ్రహ స్థాపనలో ఎంతో శ్రమటోడ్చి పనిచేసిన ప్రతి ఒక్క విశ్వవిందు పరిషత్ సభ్యులకు మరియు ఇతర హిందూ బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాము. ఈ విగ్రహ ఏర్పాటుకు ప్రత్యేకంగా మరియు పరోక్షంగా సహకరించి ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు.

## రథోత్సవంలో వరుస ఆసుపత్రులు

### - ఇద్దరికి తీవ్ర గాయాలు - వంద సంవత్సరాల చరిత్ర కలిగిన రథోత్సవంలో మొదటిసారి అపశృతి





**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రంలో వెలిసిన శ్రీ చిక్కనేశ్వర స్వామి రథోత్సవంలో వరుసగా అపస్వృతులు జరిగాయి. ఇద్దరు తీవ్ర గాయాలు పాలయ్యారు. మంగళవారం నిర్వహించిన ఉత్సవములు భాగంగా ఉత్సవం పై పెట్టిన పటాసులు కారణంగానే ఉత్సవం కు నిప్పు అంటుకుని అపశృతి చోటుచేసుకుంది అని స్థానికలు గమనించి నిప్పును ఆర్పడంతో ప్రమాదం తప్పిందనీ ప్రత్యక్షగా చూసినవారు తెలిపారు. అలాగే బుధవారం ఉదయం రథోత్సవానికి బలిహారం సమర్పించి పూజలు నిర్వహించి మడుగు తీరు లాగుడం ప్రారంభించగా వేలూరు ప్రసాద్ కి మరియు వేరే ఊరు నుండి తన ఫ్రెండ్ ఇంటికి వచ్చిన భాష అనే కుర్రాడు కి తీవ్ర గాయాలయ్యాయి. మడుగు తేరు లాగుతున్న తరుణంలో ఒక్కసారగా లాగడంతో బ్యాలెన్స్ తప్పి అందరూ కింద పడ్డారు ఇద్దరు వ్యక్తులు కి చక్రం కిందికి కాలుపడడంతో ప్రసాద్ అనే వ్యక్తికి కాలు విరిగింది. భాష అనే వ్యక్తికి కాలుకు తీవ్ర రక్తస్థాయిలతో ఆస్పత్రిలో చేరారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఉత్సవములో ఏనాడు కూడా చిన్న అపశృతులు చోటు చేసుకోలేదు అలాగే 70 సంవత్సరాల చరిత్ర కలిగిన రథోత్సవంలో కూడా ఏనాడు కూడా చిన్న అపశృతి చోటు చేసుకోలేదని ఏ తప్పు జరిగిందో ఆ చిక్కనేశ్వర స్వామి ఆగ్రహిం చాడని ప్రజలు చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకొని ఉత్సవాలను పూర్తి చేయవలసి ఉంటుంది.

## నేటి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

### నామినేషన్ కార్యక్రమం గెలుపునకు సంకేతం కావాలి

### కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పిలుపు



**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** గురువారం కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ అభిమానులు తరలిరావాలని కళ్యాణదుర్గం టిడిపి ఉమ్మడి అభ్యర్థి అమిలి నేనే సురేంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని తన ప్రజా వేదిక కార్యక్రమంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిన సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ గురువారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేయబోతున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అభిమానులు పార్టీ శ్రేణులు అభివృద్ధిని ఆకర్షించే ప్రతి ఒక్కరూ తన నామినేషన్ కార్యక్రమంలో పాల్గొని ప్రజలు విశేషంగా పాల్గొని ఈ నామినేషన్ కార్యక్రమాన్ని హాజరైన ప్రజానీకమే తన గెలుపుకు సంకేతం అన్నట్లుగా పార్టీ గుండెల్లో గుబులు పట్టించే విధంగా ప్రజానీకం హాజరై ఈ నామినేషన్ కార్యక్రమం గెలుపుకు సంకేతం కావాలని ఈ సందర్భంగా ఆమెలి నేని సురేంద్రబాబు ప్రజలకు పిలుపునిచ్చారుజ కళ్యాణదుర్గం నియోజకవర్గం అభివృద్ధిని ఆశించే ప్రతి ఒక్కరు పాలుపంచుకొని తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## జగన్ రాక్షస పాలన అంతం కాక తప్పదు



**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** ఐదేళ్లుగా రాష్ట్రంలో జరుగుతున్న రాక్షస పాలనను అంతం చేసేందుకు వేలాది మంది ప్రజలు తొలి అడుగు వేస్తూ కదం తొక్కటం శుభ పరిమాణమని స్టీల్ ప్లాంట్ సాధన కమిటీ అధ్యక్షులు నాదల్ తెలిపారు. రాయదుర్గం చరిత్రలోనే కని విని ఎరగని రీతిలో బుధవారం జరిగిన కూటమి అభ్యర్థి కాలువ శ్రీనివాసులు నామినేషన్ కార్యక్రమం విజయవంతం అయినది. ఈ సందర్భంగా నాదల్ మాట్లాడుతూ వైసీపీ దుర్మార్గ పాలన పై ప్రజల్లో ఎంతటి ఆగ్రహ వేషాలు నెలకొన్నాయో నామినేషన్ కార్యక్రమం ద్వారా తేట తెల్లమైందన్నారు. ఏసీబీ పాలనను ప్రజలు ఇంకా భరించే స్థితిలో లేదంటున్నారు అని పేర్కొన్నారు. ఇక అతి కొద్ది రోజుల్లోనే రాష్ట్ర రాజకీయాల్లో నవసకం ప్రారంభమవుతుందని నాదల్ తెలిపారు. అసెంబ్లీ టిడిపి అభ్యర్థి కాలువ శ్రీనివాసులను గెలిపించుటకు ఎర్రటి ఎండలను సైతం లెక్కచేయకుండా తమకు మద్దతు తెలిపేందుకు తమ వెంట నడుస్తూ ఆశీస్సులు అందజేసినందుకు ప్రజలు తమ జీవితాంతరం రుణపడి ఉంటామన్నారు. రాజకీయాల్లో అవినీతి, అక్రమ సంపాదనకు అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు ప్రజలు విజ్ఞతతో ఆలోచించి జనసేన, టిడిపి, బీజేపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి కాలువ శ్రీనివాసులు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాలవ శ్రీనివాసులు నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన డి హీరేహాల్ ప్రజలు



**డి హిరేహాల్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం తెలుగుదేశం అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు నామినేషన్ కు మండల కన్వీనర్ హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో అన్ని గ్రామాల నుండి స్వచ్ఛందంగా ప్రజలు నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుండి ప్రజలు రైతులు తెలుగుదేశం కార్యకర్తలు నామినేషన్ కి రావడంతో రాయదుర్గం పట్టణం జనసంద్రంతో నిండి ఉంది. పట్టణంలోని అమ్మవారి దేవాలయం నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు కాల్వ శ్రీనివాసు మద్దతుగా మండల ప్రజలు పాల్గొని జై కాలువ జై జై కాలువ అంటూ డి హీరేహాళ్ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సోమలాపురం ఎంపీటీసీ మండి మల్లికార్జునరెడ్డి, కాదాలూరు పటేల్ మోహన్ రెడ్డి, గోడిసెలపల్లి శ్రీకాంత్ రెడ్డి, శివారెడ్డి, హనుమంత్ రెడ్డి, ఎంపీటీసీలు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గొడవలు, అల్లర్లులేని హింసారహిత ఎన్నికలే లక్ష్యం

### ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఐపిఎస్ ఆదేశాలతో గుమ్మగట్ట మండలములోని సమస్యాత్మక గ్రామాలలో కవాతు స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కేంద్రసాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్‌ను కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. గొడవలు, అల్లర్లులేని హింసారహిత ఎన్నికలే తమ లక్ష్యమని, ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ శ్రీ అమిత్ బర్దర్ ఐపిఎస్ ఆదేశాల మేరకు బుధవారం గుమ్మగట్ట మండలములో కేంద్ర సాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసుల పర్యవేక్షణలో కొనసాగిన ఈ కవాతు ద్వారా ప్రజల్లో భరోసా కల్గింది. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేసేలా పోలీసులు పరిస్థితులు కల్పించడమే ఈ కవాతు ఉద్దేశ్యమని డీఎస్పీ పేర్కొన్నారు. భూపసముద్రం, బేలోడు, కలుగోడు గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఫ్లాగ్ మార్చ్‌లో ఎస్సై ఎం వెంకటేశ్వరులు, గుమ్మగట్ట పీఎస్ మరియు బిఎస్ఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ కుల్దీప్ సింగ్, రాథోడ్ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.



## కాలవ నామినేషన్‌కు భారీగా తరలివచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు

రాయదుర్గం, మేజర్ న్యూస్ : రాయదుర్గం తెలుగుదేశం, ఉమ్మడి కూటమి అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు నామినేషన్ కు రాయదుర్గం నియోజకవర్గం నుండి భారీగా ఎమ్మార్పీఎస్ నాయకులు నామినేషన్ కార్యక్రమానికి బైక్ ర్యాలీగా వచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా ప్రెసిడెంట్ హరికృష్ణ మాదిగ పిలుపుమేరకు నియోజకవర్గంలోని ఎమ్మార్పీఎస్ మాదిగ కులస్తులు భారీ సంఖ్యలో నామినేషన్ కార్యక్రమం పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు హరికృష్ణ మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థులను గెలిపించుకోవడానికి ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు తెలిపాలన్నారు. అదేవిధంగా రాయదుర్గం తెలుగుదేశం అభ్యర్థి కాల్వ శ్రీనివాసులు గెలిపించడానికి ఎమ్మార్పీఎస్ కుల సభ్యులు సిద్ధంగా ఉన్నారని హరికృష్ణ మాదిగ తెలిపారు. అనంతరం ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి కాల్వ శ్రీనివాసులను సత్కరించి కృతజ్ఞతలు తెలిపి వచ్చారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు



తాడిపత్రి మేయర్ న్యూస్: ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ నల్లాని రమేష్ నాయుడు బుధవారం అనంతపురం జిల్లా ఎంపీ అభ్యర్థి గా తమ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా నామినేషన్ పత్రాలను అనంతపురం జిల్లా కలెక్టర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి అయిన వినోద్ కుమార్ కి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవయే పరమావధిగా ముందుకు సాగుతున్న తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆంధ్ర రాష్ట్ర ప్రజా సమితి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉమ్రా యాత్ర అత్యంత పవిత్రమైనది..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఉమ్రా యాత్ర అత్యంత పవిత్రమైనదని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మెన్ కాగజ్ ఘర్ రిజ్వాన్ లు పేర్కొన్నారు. నగరం లోని ఐరన్ బ్రిడ్జి సమీపం లో అల్ - సమా టూర్స్ అండ్ ట్రావెల్స్ ఆధ్వర్యంలో జిల్లా నుంచి ఉమ్రా యాత్ర కి వెళ్తున్న వారికి జెండా ఊపి వారికి వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా వారితో కలిసి ప్రత్యేక దువ ను చేశారు. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే గా అనంత వెంకటరామిరెడ్డి కి, రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలని ప్రార్థించారు. ఉమ్రా యాత్ర కు వెళ్తున్న వారికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. వారు అత్యంత భక్తి శ్రద్ధలతో ఈ యాత్ర ను పూర్తి చేయాలని కోరారు. హజ్ యాత్ర తరువాత అత్యంత ప్రాముఖ్యమైనది ఉమ్రా యాత్ర అని కొనియాడారు. ఉమ్రా యాత్ర ద్వారా మక్కా మదీనాను సందర్శించడం అత్యంత పుణ్య కార్యమని తెలియజేశారు. హజ్ కు వెళ్ళని వారికి ఈ అవకాశం ఎంతో ఉన్నతమైనదని తెలిపారు. నగరం నుంచి ఉమ్రా యాత్రకు వెళ్తున్న వారికి ఆయన జెండా ఊపి వీడ్కోలు పలికారు. రంజాన్ మాసం ముగిసిన తర్వాత అత్యంత పవిత్రమైన యాత్రకు వెళుతున్న వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఆలింగనం చేసుకొని రాష్ట్రం కోసం జిల్లా నగరం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేయాలని కోరారు.



## నారాయణరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బాలకృష్ణ

### - సడ్లపల్లిలో మొక్కలు నాటిన బాలయ్య



హిందూపురం మేజర్ న్యూస్:-తెలుగుదేశం పార్టీకి ఎన్నో సేవలు అందించి ఇటీవల గతించిన మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణరెడ్డి కుటుంబ సభ్యులు ను సడ్లపల్లిలో వారి స్వగృహానికి వెళ్లి నందమూరి బాలకృష్ణ పరామర్శించారు. నారాయణ రెడ్డి పార్టీకి చేసిన సేవలను కొనియాడారు. వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారితో తనకు వున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. పార్టీకి వారు ఎన్నో సేవలు అందించారని ఇపుడు మన మధ్యలో లేకపోవడం బాధకరం అని తెలిపారు.వారి సేవలను పార్టీ గుర్తిస్తుందని కుటుంబానికి అండగా ఉంటానని పేర్కొన్నారు అనంతరం సడ్లపల్లి లో మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా అధ్యక్షులకు వడ్డే అంజనప్ప పట్టణాధ్యక్షులు డిఈ రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాబా జీవితమే సమస్త మానవాళికి సందేశం

### - సత్యసాయి సేవ సమితి తపోవనం కన్వీనర్ రఘునాథ్ గురూజీ



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా జీవన విధానమే సంస్థ మానవాళికి ఆచరణీయం మరియు సందేశం అని సాయి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భగవాన్ శ్రీ సత్య సాయి బాబా 13వ పున్యతిధిలో సత్యసాయి సేవ సమితి తపోవనం కన్వీనర్ మరియు గురుసేవ జ్యోతిష్యాలయం రఘునాథ్ గురూజీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగవంతుడు అనేవాడు కేవలం మహిమలను చూపడమే కాకుండా సమాజానికి సేవ చేయాలని ఈ సేవా కార్యక్రమాల ద్వారానే దాదాపు 186 దేశాలలోని భక్తులకు ఆరాధ్య దైవం అయినారు. అన్ని లక్షలమందికి విద్యాదానం చేయడమే కాకుండా కొట్లాదిమందికి దాహం తీర్చి అపార భగీరతునిగా లక్షలాది మందికి ఉచిత వైద్యం అందించి అపార ధన్వరితంగా ప్రఖ్యాతగాంచారు అని ప్రతి మనిషిలోను భగవంతుడు ఉన్నాడు. అది తానూ గుర్తుంచుకున్నారు కాబట్టే భగవంతున్ని అయ్యానని సమాజంలో అందరి పట్ల ప్రేమతత్వంతో మెలగాలి అని ఆయన కోరారు. సత్యం, ధర్మం, అహింస, శాంతి, ప్రేమానురాగాలు ఆయన చూపించారు భౌతికంగా దురమైనప్పటికి భక్తుల హృదయాల్లో శాశ్వతంగా పదిలంగా ఉన్నారని నేను దేహాన్ని కాదు, దేహిని అందరికి ఆచరణీయం అని ఆయన తెలిపారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో, వృద్ధాశ్రమంలోను మొదలగు ప్రాంతాలలో నారాయణసేవ (అన్నదానం) మరియు మజ్జిగ వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు, రాఘవేంద్ర, నారాయణ నాయక్ పాల్గోన్నారు అలాగే ఈ కార్యక్రమానికి బాబా భక్తులు చంద్రశేఖర్, రఘునాథ్ గురుజి, విజయలక్ష్మి శాస్త్రి దంపతులు ఆర్థిక సహాయం అందించారు.

## బైకులతో ర్యాలీగా నామినేషన్‌కు తరలిన వైసీపీ శ్రేణులు

బుక్కపట్నం మేజర్ న్యూస్ : బుక్కపట్నం మండల కేంద్రంలో బుధవారం వైయస్సార్సీపి నాయకులు పుట్టపర్తి ఎమ్మెల్యే అభ్యర్థి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నామినేషన్ వేస్తున్న సందర్భంగా బుక్కపట్నంలో వైఎస్ఆర్సిపి నాయకులు రాజం రెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 500 బైకులతో ర్యాలీ ద్వారా దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి నామినేషన్ కి తరలివెళ్లారు ఈ సందర్భంగా బుక్కపట్నం వైఎస్ఆర్సిపి నాయకులు రాజ్యం రెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నామినేషన్ పర్వదినానికి విచ్చేసిన ప్రతి ఒక్క వైసీపీ నాయకుడికి కార్య కర్తలకు అభినందనలు తెలియజేస్తూ అదేవిధంగా పుట్టపర్తి నియోజకవర్గంలో శ్రీధర్‌రెడ్డి గెలుపుకి ప్రతి ఒక్కరూ సైనికుల్లా గా పనిచేసి విజయాన్ని అందించాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

### వైసీపీలో చేరిన 15 కుటుంబాలు

బుక్కపట్నం మండల కేంద్రంలో తెలుగుదేశం పార్టీని వీడి రాచం రెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో 15 కుటుంబాలు వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరు అహర్నిశలు కృషి చేయాలని తెలియజేశారు.



## టిడిపి ప్రభుత్వంతోనే అభివృద్ధి సంక్షేమం సాధ్యం

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : టిడిపి ప్రభుత్వం తోనే అభివృద్ధి సాధ్యం అవుతాయని తెలుగుదేశం నాయకులు గొల్ల నాగరాజు యాదవ్, లక్ష్మి నారాయణ యాదవ్, మండల కన్వినర్ రంగారెడ్డి అన్నారు. ఈ మేరకు మండల కేంద్రంలో మెగా ఎన్నికల ప్రచారంను నిర్వహించారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ సూఫర్ సిక్స్ పథకాలలో విద్యార్థి నుండి పండు ముసలి వరుకు అందరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. నందమూరి బాలకృష్ణ హిందూపురం కోసం ఎంతో చేశారని అభివృద్ధి అంటే నేడు హిందూపురం అన్న ఘనత ఉందని అన్నారు. ఈ సారి కూడా అఖండ మెజార్టీతో గెలిపించి మూడో సారి ముచ్చటగా ఎమ్మెల్యే గా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అశ్వతప్ప, నందీష్, రామప్ప, బైరవరెడ్డి, తిప్పారెడ్డి, అంజినప్ప, శ్రీనివాస్ రెడ్డి, విశ్వనాథరెడ్డి, ఎంపీటీసీ నాగమణి, మంజుల, వార్డు మెంబర్లు, చౌడప్ప, నాగరాజు స్వామి, అనిల్, మాజీ ఎంపీటీసీ ప్రవీణ్, రాజశేఖర్, గంగాధర, రఫిక్, శ్రీనివాసులు, ఐ టి డి పి నాగరాజు, ఆదినారాయణ, మారుతి, పరిటాల వెంకటేష్, నాగరాజు, తెలుగు మహిళలు అంజనమ్మ, పద్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్లస్టర్, యూనిట్ ఇన్ చార్జెస్, అనుబంధ సంఘాల నాయకులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, పాల్గొన్నారు.



## సీఎం జగన్‌కు దండు కోవడం.. డ్రామాలు ఆడటం అలవాటే..

– వచ్చే ఎన్నికల్లో వైసీపీకి బుద్ధి చెప్పండి

– ప్రచార కార్యక్రమంలో కందికుంట యశోదా దేవి



కదిరి, మేజర్ న్యూస్ : ఎన్నికల సమయంలో జగన్మోహన్ రెడ్డి మాయమాటలతో ప్రజలను మోసగించా రని, అధికారం చేపట్టాక దండుకోవడం దాచుకోవడం జరుగుతుందని ఆరోపించారు. గతంలో కోడి కత్తి డ్రామాడిన జగన్మోహన్ రెడ్డి.. మళ్లీ గులకరాయి డ్రామాకు తెర తీసి అభాసు పాలయ్యారని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ సతీమణి కందికుంట యశోదా దేవి ఆరోపిం చారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా బుధవారం కదిరి పట్టణంలోని మూడో వార్డు నందు ఇంటింటా ఎన్నికల ప్రచార కార్య క్రమాన్ని కొనసాగిం చారు. ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి వెళ్లిన కందికుంట యశోద దేవి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి కందికుంట వెంకట ప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను కోరారు. అదిరి నియోజకవర్గంలో సుదీర్ఘ అనుభవం కలిగిన కందికుంట వెంకట ప్రసాద్ గెలిపిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తారని తెలిపారు. కదిరి ప్రజల అందుబాటులో ఉన్న నాయకుడు కందికుంట అని అలాంటి నాయకుడిని ప్రజాప్రతినిగా గెలిపిం చుకోవాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారు మనోహర్ నాయుడు, జనసేన ఇన్చార్జ్ భైరవ ప్రసాద్, లక్ష్మన్న, బిజెపి నాయకులు, మహిళా నాయకు రాల్లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ జడ్పిటిసి ఆదినారాయణరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన బాలయ్య



లేపాక్షి మేజర్ న్యూస్ : కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన మాజీ జడ్పిటిసి ఆర్ జి ఆదినారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ బుధవారం నాడు పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చిరు. అనంతరం ఆదినారాయణ రెడ్డి చిత్రపటానికి పూలమానులు వేసి నివాళులర్పించారు. బాలయ్య మాట్లాడుతూ లేపాక్షిమండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం ఆయన విశేష కృషి చేసినట్టు పేర్కొన్నారు.పార్టీ పరంగా వారి కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయప్ప, ఆనంద్ కుమార్ , మాజీ సర్పంచ్ సదాశివరెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## వైకాపాను వీడి టిడిపిలో చేరిక

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం రూరల్ మండలం అక్కంపల్లి పంచాయతీ పరిధిలోని ఎన్ ఆర్ కాలనీ, వైఎస్ఆర్ కాలనీలకు చెందిన దాదాపు 15 కుటుంబాలు, వైసిపి కార్యకర్తలు అబ్దుల్లా, షరీఫ్, కాశీము, వన్నూరు, మైనుద్దీన్, భాష ,ఆటో బాషా , వలి, హుస్సేన్, భాష, పెద్దన్న, మల్ల రాయుడు, ప్రసాదు భాస్కర్ తదితరులు టిడిపి మండల కన్వీనర్ జింకసూర్యనారాయణ, స్థానిక టిడిపి నాయకులు వెంకటనారాయణ, ప్రదీప్ ఆధ్వర్యంలో బుధవారం పరిటాల సిద్ధార్థ సమక్షంలో వైకాపా నుండి టిడిపిలో చేరారు. వారికి పరిటాల సిద్ధార్థ టీడీపీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ మే 13న జరుగుతున్న ఎన్నికలలో పరిటాల సునీతమ్మ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీలో చేరిన వారికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## సూపర్ సిక్స్ హామీలతో ప్రతి కుటుంబం అభివృద్ధి..

– టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట గెలుపుకై విస్తృత ప్రచారం

– టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి



**కదిరి, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు ఇచ్చా రని, టిడిపి అధికారం చేపట్టిన తర్వాత అమలు చేయడం వల్ల ప్రతి కుటుంబ అభి వృద్ధి సాధ్యమని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, నాయకులు అనిల్ కుమార్ రెడ్డి పేర్కొ న్నారు. బుధ వారం కదిరి పట్టణంలోని నిజాంవళి కాలనీలో ఉన్న 13వ వార్డు నందు కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ గెలుపు కోసం ఇరువురు నాయకులు ఇంటింట ప్రచార కార్య క్రమాన్ని కొనసాగిం చారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మే 13న జరిగే పోలింగ్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను కోరారు. కందికుంట వెంకటప్రసాద్ గెలుపు తోనే ప్రజల నియోజకవర్గం అభివృద్ధి సాధ్యమని తెలిపారు. కదిరి నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సమస్యలు తెలిసిన నాయకుడిగా 20 ఏళ్ల పాటు సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేత కందికుంట అని, గెలిపించుకొని మన కదిరిని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. కంది కుంట వెంకటప్రసాద్ నిరంతరం ప్రజల్లో ఉన్న ఏకైక నేతగా కొనియాడారు. ఓటు చాలా విలువైనదని ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను విజ్ఞప్తి చేశారు. మన నాయకుడు..మన భవిష్యత్తు గురించి ఆలోచించే నాయకుడు కందికుంట అని ఆయనను గెలిపించుకోవాల్సిన బాధ్యత కదిరి నియోజకవర్గ ప్రజలపై ఉందని వివరించారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు కె.ఎస్ బాహావుద్దీన్, కౌన్సిలర్లు ఎం.ఎన్ ఫయాజ్ అలీ ఖాన్, మహబూబ్ బాషా, ఆల్ఫా ముస్తఫా, కిష్టప్ప, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, మాజీ కౌన్సిలర్ కటిక ఖాదర్ భాషా, జిలాన్ భాష, ఆయుబ్ ఖాన్, 13 వ వార్డు ఇన్చార్జ్ హరి, గంగా రఘు, ఎన్. కితాబ్ ఖాన్, మహిళా నాయకురాలు పర్వీన్ భాను, గంగ రత్నమ్మ తీర్థ రవణమ్మ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## వైభవంగా సత్యసాయి ఆరాధన మహోత్సవాలు

– ముఖ్యఅతిథిగా కేరళ గవర్నర్ అరిఫ్ మహమ్మద్



పుట్టపర్తి మేజర్ న్యూస్: ఆధ్యాత్మిక కేంద్రమైన పుట్టపర్తి ప్రశాంతి నిలయంలో శ్రీ సత్య సాయి బాబా 13వ ఆరాధన ఉత్సవాలు వైభవంగా జరిగాయి. దేశ విదేశాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. రాజకుమార్ భారతీయ నేతృత్వంలో విద్యార్థులు త్యాగరాజ పంచరత్న కృతులు ఆలపించారు. ఆరాధన వేడుకల సందర్భంగా భక్తులను ఉద్దేశించి ట్రస్టు సభ్యులు నాగానంద, జాతీయ అధ్యక్షులు నిమిష్ పాండ్య ప్రసంగించారు. వచ్చే సంవత్సరం శతజయంతి ఉత్సవాల నేపథ్యంలో దేశవ్యాప్తంగా విభిన్న కార్యక్రమాలు చేపడుతున్నామని ట్రస్ట్ సభ్యులు నిమిష్ పాండ్య తెలిపారు. కోటి మొక్కల పెంపకం, స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. అనంతరం ముఖ్య అతిథిగా విచ్చేసిన కేరళ గవర్నర్ ఆరిఫ్ మహమ్మద్ మాట్లాడుతూ పూర్వీకులు అందించిన సనాతన ధర్మం కాపాడటమే భారతీయుల లక్ష్యమని, రామాయణ మహాభారత ఘట్టాలను వివరిస్తూ ప్రసంగించారు. శ్రీ సత్యసాయి సన్నిధికి రావడం చాలా ఆనందంగా ఉందని, సత్యసాయి సేవా కార్యక్రమాలు వెలకట్ట లేనివని కొనియాడారు. ఈ సందర్భంగా రెండు యాప్ లను ఆవిష్కరించారు. “లిక్విడ్ లవ్” యాప్ ద్వారా రక్తదానం, “దివ్యాంగ జనసేవ “ పేరుతో మరొక యాప్ ఆవిష్కరించారు. దీని ద్వారా లక్ష మంది వికలాంగులకు కృత్రిమ అవయవాలు అందించడం తమ లక్ష్యం అన్నారు. సాయంత్రం జరిగిన సంగీత విభావరిలో నందిని రాయ్ సంగీత కృతులు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఆరాధన ఉత్సవాలకు విచ్చేసిన భక్తులకు నారాయణ సేవలో అన్న వస్త్ర దానాలు నిర్వహించారు.



## హిందూపురం అసెంబ్లీ స్థానానికి పలువురు నామినేషన్లు దాఖలు..

హిందూపురం మేజర్ న్యూస్: స్థానిక అసెంబ్లీ నియాజకవర్గం రిటర్నింగ్ ఆఫీసర్, సంయుక్త కలెక్టర్ అబిషేక్ కుమార్ శ్రీ సత్య సాయి జిల్లా సార్వత్రిక ఎన్నికలు–2024 లో భాగంగా 6 రోజుల నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతున్నది. 6వ రోజు బుదవారం యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ (వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ) అభ్యర్థిగా వేణు రెడ్డి. సి నామినేషన్ దాఖలు చేశారు.అదే విధంగా ఆ పార్టీ నుంచి(వైకాపా) ఎమ్మెల్యే అభ్యర్థిగా దీపిక టి యన్ నామినేషన్ దాఖలు చేశారు. ఇక తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా నందమూరి బాలక్రిష్ణ తరుపున ఏజెంట్లు రెండు సెట్ల నామినేషన్ పత్రాలను వేయడం జరిగినది. ఎమ్మెల్యే స్వతంత్ర అభ్యర్థిగా జి.వెంకటేష్ రెడ్డి నామినేషన్ వేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో హిందూపురం తహశీల్దార్, సి హచ్ శివ ప్రసాద్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ కే శ్రీకాంత్ రెడ్డి లేపాక్షి తహసిల్దార్ యం బాల నరసిం హులు, చిలమత్తూర్ మండల తహసిల్దార్ భాగ్యలత, ఎన్నికల డి ప్యూటీ తహసిల్దార్ రెడ్డి శేఖర్, మండల రెవి న్యూ ఇన్స్పెక్టర్ బి.అమరేంద్ర, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## ఆర్‌డిటి ఆధ్వర్యంలో సమ్మర్ క్రికెట్ కోచింగ్ క్యాంప్

తాడిపత్రి మేజర్ న్యూస్: క్రీడలను ప్రోత్సహించాలి అన్న ముఖ్య ఉద్దేశం తో ఆర్ డి టి ఆ సంస్థ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా వ్యాప్తంగా క్రికెట్ శిక్షణ కార్యక్రమాలను ఆర్డటీ నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగానే అనంతపురం జిల్లా తాడిపత్రి పట్టణంలో జూనియర్ కళాశాల మైదానంలో క్రికెట్ శిక్షణ కార్యక్రమాన్ని మే1 నుంచి మే 21 వరకు, ఉదయం సాయంత్రం వేళల్లో నిర్వహించబడును, తాడిపత్రి పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ఆసక్తి కలిగిన 8 ఏళ్ల నుండి 16 ఏళ్ళ లోపు యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాను,



## బైక్ ర్యాలీకి తరలిరండి : టిడిపి యువ నాయకులు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : కదిరి టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ప్రచారంలో భాగంగా నేడు కే. పూలకుంట గ్రామలో ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మద్దతుగా ర్యాలీ కార్యక్రమం యూత్ ఆధ్వర్యంలో పాత స్టేషన్ నుండి నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మాజీ ఎంపీపీ మాబు మిల్లు లో నిర్వహించిన పాత్రికేయులు సమావేశం లో తెలుగు యువత అధ్యకులు గుత్తా ప్రసాద్ పిలుపు నిచ్చారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాబు సాబ్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆస్వార్థ్ నాయుడు, యువ నాయకులు మిట్టపల్లి నీలకంఠరెడ్డి, సానే హరినాథ్ రెడ్డి, సతీష్ చౌదరి, ఫయాజ్ ఖాన్, యనమల హరినాథ్ రెడ్డి, త్రిలోక్ నాథ్, సురేష్, హొటల్ రాంప్రసాద్, తదిత రులు పాల్గొన్నారు.

## రైలు కిందపడి వ్యక్తి మృతి

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని తాటిచెర్ల రైల్వే స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. రాత్రి సమయంలో గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు గుర్తించి రైల్వే పోలీసులకు సమాచారాన్ని అందించారు. దీంతో రైల్వే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో నగర శివారులోని ప్రసన్నాయపల్లి రైల్వే స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి రైలు కిందపడి మృతి చెందినట్లు రైల్వే పోలీసులు తెలిపారు.



బుధవారం తెల్లవారుజామున రైల్వే ట్రాక్ దాటుతున్న సమయంలో సూపర్ ఫాస్ట్ రైలు ఢీకొనడంతో వ్యక్తి నుజ్జునుజుగా మారి మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడికి గల ఆనవాళ్లు ఏమి తెలియ రాలేదని గుర్తు తెలియని వ్యక్తి మృతిగా కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించడం జరిగిందన్నారు.